RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 299 | శుక్రవారం 30 - 05 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## నన్ను, కేసీఆర్‌ను
# విడదీసే కుట్ర



- కవిత సంచలన వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ పార్టీ, నాయకులపై కవిత సంచలన వ్యాఖ్యలు
- తన తండ్రిని, తనను విడదీయాలనే కుట్ర జరుగుతుందని ఆరోపణ
- బీజేపీకి బీఆర్ఎస్‌ను గంపగుత్తుగా ఇచ్చేందుకు ప్లాన్ జరుగుతుందంటూ వ్యాఖ్యలు
- తనపై దుష్ప్రచారం చేస్తున్నా, పార్టీ స్పందించలేదని కవిత ఆవేదన వ్యక్తం
- కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో సైనికురాలిలా పని చేశా

బీఆర్ఎస్ పార్టీ, నాయకులపై కేసీఆర్ కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్?బ్యాక్ ఎలా లీకైందని ప్రశ్నించారు. కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మీడియా చిట్?చాట్?లో సంచలన వ్యాఖ్యలు చేశారు.మమ్మల్ని విడదీసే కుట్ర జరుగుతోంది : తనను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపించారు. - మిగతా 2 లో



2లో

## జూరాలకు భారీ ఇన్ ఫ్లో.. 10 గేట్లు ఓపెన్ !

జూరాల ప్రియదర్శిని డ్యామ్‌కు భారీగా వరద ఎగువ నుంచి 80వేల క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్టు అధికారులు తెలిపారు జూరాల డ్యామ్ పదిగేట్లు ఎత్తివేసి దిగువకు 82,000 క్యూసెక్కుల నీటిని విడుదల

# "స్థానిక" సమరానికి సిద్ధం కావాలి!

- సూచనప్రాయంగా వెల్లడించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికలను జూలై. ఆగస్టు నెలలో పూర్తి చేద్దాము
- అభివృద్ధి.. సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారు
- ఎన్నికలకు వెళితే స్థానిక సంస్థల ఎన్నికల అన్నింటిలో ఘనవిజయం సాధించే అవకాశాలు ఉంటాయి ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు



స్థానిక సంస్థల ఎన్నికలను జూలై.. ఆగస్టు నెలలలో పూర్తి చేద్దాము అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో వెల్లడించినట్లు సమాచారం.. ఉమ్మడి పాలమూరు జిల్లాకు ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటీ ని మంజూరు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు జి మధుసూదన్ - మిగతా 2 లో

## నా కష్టం నాకోసం కాదు
# నన్ను నమ్మిన జనం కోసం



- అహంకారంతో విర్రవీగే వాడికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారు
- టీడీపీ అధికారం కోసం పుట్టిన పార్టీ కాదన్న చంద్రబాబు
- తెలుగుదేశం బీసీల పార్టీ, పార్టీకి వెన్నెముక వారే
- పరిపాలన ఎలా చేయకూడదో వైఎస్సార్సీపీ పాలన ఓ కేస్ స్టడీ
- 2029 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని శ్రేణులకు పిలుపు
- వచ్చే మహానాడు నాటికి ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- జూన్ 12లోగా కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యేలా చేసాం
- శభాష్ కడప, శభాష్ దేవుని గడప
- ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకే తెలుగుదేశం పార్టీ పుట్టిందని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. రాయలసీమ గర్జన రాష్ట్రమంతా మార్మోగాలని కడపలో జరుగుతున్న మహానాడు బహిరంగ సభలో సీఎం స్పష్టం చేశారు. జనసముద్రంతో కడప నిండిపోయిందని, రాష్ట్రంలో అన్ని దారులూ కడప వైపే దారి తీయటంతో నగరం దిగ్బంధమైందని చెప్పారు. దేవుని గడపలో జరిగిన తొలి మహానాడు రెస్పాన్స్ అదిరి సూపర్ హిట్ అయిందని తెలిపారు. మంచి చేస్తే శాశ్వతంగా అండగా ఉంటామని కడప ప్రజలు చాటారన్నారు. ఇప్పటికే 10 అసెంబ్లీ స్థానాల్లో 7 గెలిచి సత్తా చాటిన మనం 2029 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

**ఇక వైఎస్సార్సీపీ అడ్రస్ గల్లంతే:** పరిపాలన ఎలా చేయకూడదో వైఎస్సార్సీపీ పాలన ఓ కేస్ స్టడీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైనాట్‌లు, గొడ్డలి పోట్లు మన రాజకీయం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు మంచి చేయటమే మన విధానమన్నారు. క్లైమోర్ మైన్స్‌కే భయపడని నేను, సమస్యలకు భయపడతానా అని తెలిపారు. నా కష్టం నా కోసం కాదని, నన్ను నమ్ముకున్న జనం కోసమని చంద్రబాబు స్పష్టం చేశారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మార్చేందుకు ఇటుక ఇటుక పేర్చుతూ ముందుకెళ్తున్నామని వెల్లడించారు. కలిసి కట్టుగా ఉంటే వైఎస్సార్సీపీకి ఇక అడ్రెస్ ఉండదని వ్యాఖ్యానించారు. - మిగతా 2 లో

## తప్పు చేసినవారిని
# శిక్షించే పని రెడ్ బుక్‌దే




- సీబీఎన్ ప్రజలందరి ధైర్యం
- తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేత
- దేశంలో ఏ పార్టీ ఇవ్వని గౌరవం కార్యకర్తలకు టీడీపీ ఇస్తుందన్న లోకేశ్
- కోటి మంది సభ్యులే పసుపు జెండా పవర్
- కార్యకర్తల సంక్షేమం కోసం రూ.140 కోట్లు ఖర్చు పెట్టామని వెల్లడి
- తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్

మాస్ జాతర మహానాడు అదిరిపోయిందని, కడప గడ్డపై తెలుగుదేశం జెండా రెపరెపలాడుతోందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. తెలుగుదేశం జెండా పీకేస్తామన్న వాళ్లు వారి పార్టీ కార్యాలయానికి టులెట్ బోర్డు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీని లేకుండా చేస్తామన్న వాళ్లు అడ్రెస్ లేకుండా పోయారని విమర్శించారు. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో సరికొత్త చరిత్ర సృష్టించామన్నారు. నేలపై ఉండి ప్రజలకు సేవ చేయనందుకే 151 సీట్లు - మిగతా 2 లో



2లో

## మా సైన్యం మేల్కొనేలోపే భారత్ దాడి చేసింది

- దాడులు జరిగిన విషయాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు
- పాక్ సైన్యం మేల్కొనేలోపే కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా
- బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ మెరుపు దాడులు
- అనేక ఉగ్ర, సైనిక స్థావరాలు ధ్వంసం

## రేషన్ డీలర్లూ..
# నమ్మకాన్ని నిలబెట్టండి

- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ
- కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: డీలర్లకు మంత్రి నాదెండ్ల సూచన
- ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని రేషన్ డీలర్లకు పిలుపు
- దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటివద్దే రేషన్ అందజేత
- విజయవాడలో ట్రయల్ రన్, సేవా శిబిరాన్ని పరిశీలించిన మంత్రి మనోహర్



రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను - మిగతా 2 లో

# ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

- పాక్ గడ్డపైకి వెళ్లి మూడుసార్లు దాడి చేశాం
- ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదన్న ప్రధాని
- బంగాల్ భూమి నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరపున 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదు
- 'వికసిత్ భారత్', అభివృద్ధి చెందిన, సంపన్న భారత్‌ను సాధించడం కోసం ఐక్యంగా ఉండాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి భారత్ తగిన శాస్తి చేసిందని హెచ్చరించారు. పాక్‌పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. బంగాల్?లోని అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు."ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది. బంగాల్ అంతటా వ్యక్తమైన బాధ, ఆగ్రహాన్ని నేను అర్థం చేసుకోగలిగాను. మీ ఆగ్రహాన్ని నేను గ్రహించగలిగాను. ఉగ్రవాదులు మా సోదరీమణుల నుదుటి నుంచి సిందూరాన్ని తుడిచివేయడానికి ధైర్యం చేశారు. కానీ మన సైనికులు ఆ సిందూర్ శక్తిని వారికి చాటి చెప్పారు. ఈ బంగాల్ భూమి నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరపున 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రకటిస్తున్నాను. పాక్ సీమాంతర ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేశాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ప్రపంచానికి చేసింది ఏమీ లేదు. ఉగ్రవాదం, సామూహిక హత్యలు పాక్ ఆర్మీ రాటుదేలింది. బహిరంగ యుద్ధం జరిగినప్పుడల్లా - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. “గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి,” అని మంత్రి సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. “గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి,” అని మంత్రి సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## జూన్ నుంచి “స్థానిక” సమరానికి సిద్ధం కావాలి!

రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, శ్రీహరి, పర్ణిక రెడ్డి, ఈర్లపల్లి శంకర్ తదితరులు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ట్రిబుల్ ఐటీ ఏర్పాటు వల్ల పాలమూరు జిల్లా మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యేలు సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళదామా..!? అని అడిగితే అభివృద్ధి.. సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారు... ప్రధాన రాజకీయ ప్రతిపక్ష పార్టీలు పలు కారణాలతో డీల పడిపోయి ఉన్నాయి.. ఎన్నికలకు వెళితే మనం స్థానిక సంస్థల ఎన్నికల అన్నింటిలో ఘనవిజయం సాధించే అవకాశాలు ఉంటాయని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లండి.. పెండింగ్ ప్రాజెక్టులు, ఎట్టిపోతల పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపడతాం.. మహబూబ్ నగర్ జిల్లాకు మంజూరి అయిన ట్రిపుల్ ఐటీ ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిద్దాం.. జూన్ మొదటి లేదా రెండవ వారం లోపు క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేద్దామని ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు తెలిపారు. సాధ్యమైనంత త్వరలో నాలుగు ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలలో వేసి.. మిగతా నాలుగు ఎకరాలకు పైబడి ఉన్న రైతులకు జూన్ రెండు లేదా మూడవ వారం లోపు రైతు భరోసా డబ్బులు వేసేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. జూన్ చివరి వారం నుండి వరుసగా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మునిసిపాలిటీ షెడ్యూలు ప్రకటించి.. నోటిఫికేషన్ విడుదల చేసి జూలై చివరి వారం నుండి.. ఆగస్టు మొదటి వారంలోపు ఎన్నికలను పూర్తి చేసేందుకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చెయ్యాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు.

## జూరాలకు భారీ ఇన్ ఫ్లో..
## 10 గేట్లు ఓపెన్ !

జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రియదర్శిని డ్యామ్‌కు భారీగా వరద వస్తున్నది. గురువారం సాయంత్రం వరకు ఎగువ నుంచి 80వేల క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. దీంతో జూరాల డ్యామ్ పదిగేట్లు ఎత్తివేసి దిగువకు 82,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా.. అలాగే, పరిసర ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉప నదులకు వరద ఉధృతి పెరిగింది. ఫలితంగా వరద నీరంతా వచ్చి కృష్ణా నదిలో కలుస్తోంది. ప్రస్తుతం 80వేల క్యూసెక్కుల వరద వస్తుండగా.. రేపటి వరకు వరద లక్ష క్యూసెక్కులు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే ముందస్తుగా జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు.ద

## మా సైన్యం మేల్కొనేలోపే భారత్ దాడి చేసింది

ఈ దాడులు జరిగిన విషయాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు. పాక్ సైన్యం మేల్కొనేలోపే కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ మెరుపు దాడులు చేసిందన్నారు. వాస్తవానికి మే 10వ తేదీ తెల్లవారుజామున భారత్‌పై దాడులు చేసేందుకు తమ సైన్యం సిద్ధమైందని, అంతలోపే భారత క్షిపణులు తమ స్థావరాలపై విరుచుకుపడ్డాయన్నారు.“భారత్ దాడులను దీటుగా తిప్పికొట్టాలని మే 9వ తేదీ రాత్రి మేం నిర్ణయించుకున్నాం. 10వ తేదీ తెల్లవారుజామున ప్రార్థనలు ముగిసిన వెంటనే.. 4.30 గంటలకు దాడులు చేసేందుకు మా సైన్యం సిద్ధమైంది. కానీ, మా ప్రణాళిక అమలుకు కొన్ని గంటల ముందే బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ విరుచుకుపడింది. రావల్పిండి ఎయిర్‌పోర్టు సహా అనేక కీలకప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేసింది” అని ప్రధాని షరీఫ్ పేర్కొన్నారు. అజర్‌బైజాన్ పర్యటనలో భాగంగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. దాడుల ప్రణాళిక గురించి ఆర్మీ చీఫ్ మునీర్ తనకు ముందస్తుగానే తెలియజేశారని అన్నారు.

**దాడుల తర్వాతే దారికొచ్చిన పాక్**

భారత దూకుడుతత్వం ఘర్షణను మరింత పెంచిందని ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. భారత్ దాడి చేసినప్పుడు దేశాన్ని రక్షించుకోవడం తప్పితే తమకు మరో మార్గం లేదన్నారు. కాల్పుల విరమణకు ఆర్మీ చీఫ్ మునీర్ సలహా ఇచ్చారని, ఈ ఘర్షణ మరింత ముదరకూడదనే ఉద్దేశంతో తాను కూడా అందుకు అంగీకరించానని చెప్పారు. ఇదిలాఉంటే, పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్ ఉన్న రావల్పిండిలోని నూర్‌ఖాన్, చక్వాల్‌లోని మురీద్, ఝాంగ్ జిల్లా షోర్కోట్‌లో ఉన్న రఫీకి వైమానిక స్థావరాలతోపాటు ఇతర ప్రావిన్సుల్లో భారత్ దాడులు చేసింది. దీంతో దిగివచ్చిన దాయాది దేశం.. కాల్పుల విరమణను ప్రతిపాదించింది. ఇందుకు సానుకూలంగా స్పందించిన భారత్.. డీజీఎంవో స్థాయి అధికారుల చర్చల అనంతరం కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించాయి

## నా కష్టం నాకోసం కాదు నన్ను నమ్మిన జనం కోసం

### మొదటిపేజీ తరువాయి

**పేదల కొట్టేవాడు అవసరమా:** వచ్చే మహానాడు నాటికి ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సోషల్ రీ ఇంజినీరింగ్ చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్లు మూసేసిన జగన్ మానవత్వం అంతా అర్థం చేసుకోవాలన్నారు. పేదల పొట్టకొట్టేవాడు రాష్ట్రానికి అవసరమా అని గుర్తించాలని సూచించారు. అహంకారంతో విర్రవీగే వాడికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని తెలిపారు. తెలుగుదేశం బీసీల పార్టీ, పార్టీకి వెన్నెముక వారే అని వెల్లడించారు. సంపద సృష్టించటం తెలిసిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సూర్యఘర్ రాయితీని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల భూములన్నీ కొట్టేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇకపై రెట్టించిన ఉత్సాహం:** రాష్ట్రాన్ని వైకుంఠ పాళీ చేయొద్దని ప్రజలకు ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. వైకుంఠ పాళీ ఆటలా రాష్ట్రం కాకూడదంటే కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగాలన్నారు. కడప జనంతో నిండడంతో ధైర్యం వచ్చిందని, ఇక నుంచి రెట్టించిన ఉత్సాహంతో ముందుకు కదులుదామని పిలుపునిచ్చారు. శభాష్ కడప, శభాష్ దేవుని గడప అంటూ చంద్రబాబు కితాబిచ్చారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా ప్రపంచ రికార్డ్ సృష్టించనున్నట్లు తెలిపారు. దాదాపు 2 కోట్ల మంది ఆ రోజు రాష్ట్రంలో యోగా చేయనున్నారన్నారు.

**జూన్ 12లోగా కడప స్టీల్‌ప్లాంట్ పనులు:** రాయలసీమను రాష్ట్రానికే మణిహారంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ ప్రకటించారు. 6నెలల్లో హజ్ హౌస్ పూర్తి చేస్తామన్నారు. అన్నమయ్య డ్యాం మళ్లీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 12లోగా కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యేలా చేస్తామని పేర్కొన్నారు. పోలవరం - బనకచర్ల అనుసంధానంతో రాయలసీమకు మేలు చేస్తామని అన్నారు. హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గండికోటలో 100 అడుగుల కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తామని వ్యాఖ్యానించారు. అన్ని ప్రముఖ ఆలయాలను అనుసంధానం చేసి టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. రాజకీయం కోసం రాయలసీమను గత పాలకులు పట్టించుకోలేదని, అభివృద్ధితో తాము సస్యశ్యామలం చేస్తామని భరోసా ఇచ్చారు.

**ఆర్థిక ఉగ్రవాదుల భరతం పడతాం:** దేశానికి టెర్రరిస్టులు వల్ల ఎంత ప్రమాదమో, రాష్ట్రానికి ఆర్థిక ఉగ్రవాదుల వల్ల అంతే ప్రమాదమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆపరేషన్ క్లీన్



పాలిటిక్స్‌తో ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో నిద్రపోతానని హెచ్చరించారు. రాజకీయ ముసుగు వేసుకున్న ఆర్థిక ఉగ్రవాదుల భరతం పడతామని స్పష్టం చేశారు. తాను పడుతున్న కష్టం తనను నమ్మిన ప్రజల కోసమే అని వెల్లడించారు. ఢిల్లీలో మన పరపతి పెరిగిందన్న సీఎం, కేంద్ర సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. వారికి అదే చివరి రోజు: యువత భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. యువతే తన బలం, యువత మీదే తన ఆశలు అని తెలిపారు. అంటూ చంద్రబాబు నినదించారు. గత పరిపాలనా భూతానికి పారిశ్రామికవేత్తలు వేనకడుగు వేశారన్నారు. విధ్వంస భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తామన్న హామీతో పరిశ్రమలు మళ్లీ రాష్ట్రానికి క్యూ కడుతున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎవరు డ్రగ్స్, గంజాయి అమ్మినా, ఆడబిడ్డల్ని వేధించినా అదే వారికి చివరి రోజని హెచ్చరించారు. చంద్రబాబు అభినందనలు: మహానాడు వేదికపై ఎన్టీరామారావు విగ్రహానికి అధినేత చంద్రబాబు, పార్టీ నేతలు నివాళులు అర్పించారు. పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు చంద్రబాబు ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి దంపతులను అభినందించారు. సీఎం అభినందనతో ఆర్ శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టుకున్న శ్రీనివాస్ రెడ్డిని చంద్రబాబు ఓదార్చారు.

## ఆపరేషన్ సిందూర్ ముగియలేదు



### మొదటిపేజీ తరువాయి

పాక్ ఓటమిని ఎదుర్కొంటోంది. పాక్ ఉగ్రవాదం, హింసకు నిలయంగా ఉంది. ఉగ్రవాద చర్యలను భారత్ ఎప్పటికీ సహించదు.” అలాగే బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై మోదీ తీవ్ర విమర్శలను ప్రధాని మోదీ గుప్పించారు. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసను టీఎంసీ సర్కార్ క్రూరత్వం, ఉదాసీనతకు చిహ్నంగా అభివర్ణించారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని ఆరోపించారు. బంగాల్‌లో నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీఎం మమత పేరును పరోక్షంగా ఉద్దేశిస్తూ ‘నిర్మమత’ సర్కార్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో టీఎంసీ శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని ఆరోపించారు. అలాగే ప్రజల కష్టాలను విస్మరించిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడటానికి అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. “ప్రస్తుతం బంగాల్ వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసాత్మక సంఘటనలు టీఎంసీ ప్రభుత్వం ప్రజల బాధల పట్ల చూపే క్రూరత్వానికి, ఉదాహరణ. ఇక్కడి ప్రజలు ఇప్పుడు కోర్టు మీద మాత్రమే ఆధారపడుతున్నారు. అందుకే బంగాల్ మొత్తం ‘మాకు క్రూరమైన ప్రభుత్వం వద్దు!’ అని కోరుకుంటోంది” అని ప్రధాని మోదీ అన్నారు.

**‘బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్న టీఎంసీ’**

దేశంలోని ప్రతి పౌరుడు ‘వికసిత్ భారత్’, అభివృద్ధి చెందిన, సంపన్న భారత్‌ను సాధించడం కోసం ఐక్యంగా ఉండాలని మోదీ పిలుపునిచ్చారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని, గూండాలు స్వేచ్ఛగా తిరగడానికి వీలు కల్పించిందని మండిపడ్డారు. అలాగే తృణమూల్ స్వార్థపూరిత రాజకీయాలు పేద ప్రజలకు వారి హక్కులను దూరం చేస్తున్నాయని విమర్శించారు. బలహీన వర్గాల పట్ల మమత సర్కార్ నిర్లక్ష్యం చూపిందని ఆరోపించారు.

## తప్పు చేసినవారిని శిక్షించే పని రెడ్ బుక్‌దే

### మొదటిపేజీ తరువాయి

నుంచి 11కు వచ్చారని దుయ్యబట్టారు. రెడ్ బుక్ తన పని చేసుకుపోతుంది : సీబీఎన్ ప్రజలందరి ధైర్యమని లోకేశ్ స్పష్టం చేశారు. 2029లో మళ్లీ గెలిచేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేతని స్పష్టం చేశారు. చంద్రబాబుని జైల్లో పెట్టినవారిని ప్యాలెస్‌కు పరిమితం చేశారన్నారు. విధ్వంస పాలనతో ఆంధ్రప్రదేశ్‌ను అప్పులప్రదేశ్‌గా గత ప్రభుత్వం మార్చిందని ధ్వజమెత్తారు.

**తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేత**

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని తెలిపారు. ప్రతీ ఒక్కరి సమస్య పద్దతి ప్రకారం పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. దేశంలో ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇస్తుందన్నారు. మద్యం ద్వారా వేలకోట్ల ధనం గత ప్రభుత్వం లూటీ చేసిందని ఆరోపించారు. పౌరుషం, మహిళల్ని గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ కడప అని కొనియాడారు. తప్పు చేసిన వారిని శిక్షించే పని రెడ్ బుక్ చేసుకుపోతుందని చెప్పారు. డ్యాన్సులు వేసిన వైఎస్సార్సీపీ నేతలు : మహానాడుకు ముందు వర్షం పడితే కార్యక్రమం జరగదని వైఎస్సార్సీపీ వాళ్లు డ్యాన్సుల వేశారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. చంద్రబాబు సంకల్పం ముందు అవన్నీ దిగదుడుపే అయ్యాయన్నారు. ప్రకృతి సహకరించి ఇప్పుడు ఇంత చల్లగా ఆశీర్వదించటం దేవుడి స్క్రిప్ట్ అని స్పష్టం చేశారు. మహానాడులో లోకేశ్ చేసిన 6 శాసనాలు 2047కి ప్రధాన భూమిక పోషించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆరు శాసనాలను గ్రామ గ్రామాన వెళ్లి చెప్పే బాధ్యత తాము తీసుకుంటామన్నారు. రాయలసీమ సస్యశ్యామలం : ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమను సస్యశ్యామలం చేసి అపర భగీరథుడిగా నిలిచారని కడప జిల్లా ఇంచార్జి మంత్రి, పెనుగొండ ఎమ్మెల్యే సవిత కొనియాడారు. పరిశ్రమల సృష్టికర్తగా, అభివృద్ధి దిశగా రాయలసీమను మలిచారన్నారు. నారా లోకేశ్ యువగళం




పాదయాత్ర మహిళలకు భద్రత, యువతకు భరోసా, కార్యకర్తలకు స్ఫూర్తిని అందించిందని తెలిపారు. కడప మహానాడులో ప్రజలు చూపిన ఉత్సాహం వైఎస్సార్సీపీ అధినేత జగన్ రెడ్డికి స్పష్టమైన సందేశం ఇచ్చిందన్న సవిత, వారు పార్టీని మూసివేయాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ గత 5ఏళ్లు చేసిన తప్పిదాలకు జైలుకు వెళ్లక తప్పదని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. న్యాయం ఆలస్యమైనా చేసిన తప్పు నుంచి తప్పించుకోలేరన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు, లోకేశ్?లతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

## నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర

### మొదటిపేజీ తరువాయి

తన తండ్రిని, తన కుటుంబాన్ని వదిలి ఎందుకు వెళ్తానని? ప్రశ్నించారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించుకోవాలన్నారు. తాను ఎవరి నాయకత్వం కింద పనిచేయనని, కేసీఆర్ మాత్రమే తన నాయకుడని చెప్పారు. దామోదర్ రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో తనకు తెలియదని, వాళ్లు ఎవరికి దగ్గరో తెలుసుకదా అన్ని అన్నారు. కొత్త పార్టీ ఎందుకు? ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలన్న ఆమె, ఎంతోమంది నేతలు వస్తుంటారని, తనకు కేసీఆర్ మాత్రమే నాయకుడని, హీరో అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తన పార్టీ అని, పార్టీ కోసం గట్టిగా పోరాడతానన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు, అందులో ఎలాంటి అనుమానం లేదని ధీమా వ్యక్తం చేశారు.“గంపగుత్తగా బీఆర్ఎస్‌ను బీజేపీకి అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. నన్ను పార్టీ నుంచి బయటకు ఎవరు పంపుతారు? అంత సీన్ లేదు. లీకు వీరులను ఎండగట్టమంటే గ్రీకు వీరుల్లా నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీపై మాట్లాడాలి కానీ, నాపై దాడి చేస్తే ఎలా?. కాంగ్రెస్‌తో నేను మాట్లాడాను అన్నది శుద్ధ అబద్ధం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పని చేస్తాను. వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రొటోకాల్, గౌరవం ఉంటుంది.” – కవిత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

తనపై దుష్ప్రచారం చేస్తున్నా, పార్టీ స్పందించలేదని కవిత



ఆవేదన వ్యక్తం చేశారు. దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి, తనపై పోరాడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. దొంగల్ని పట్టుకోమంటే చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని అడిగారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే, కేవలం ఎక్స్‌లో పెట్టి వదిలేస్తే ఎలా? అన్న ఆమె, పార్టీ తమదని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుందన్నారు. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని, ఆయన కింద ఉన్న వారు ఆలోచించుకోవాలని సూచించారు.

**నా మీద పడి ఏడిస్తే ఎలా? :** ‘నేను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయ్యింది కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారు. ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?. లిక్కర్ కేసు వచ్చినప్పుడు రాజీనామా చేస్తా అంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీచేస్తే పార్టీ నేతలే కుట్ర పూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. నేను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో సైనికురాలిలా పని చేశాను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన తప్ప చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి.’ అని కవిత అన్నారు.

**ఆ భేటీ తర్వాతే గోదావరి – బనకచర్ల :** తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించలేదని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని కవిత అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసేలా గోదావరి–బనకచర్ల చేపడుతున్నారని ఆరోపించారు. ఎన్డీఏలో ఉన్నందున కేంద్రం ఏమీ అనదని ముందుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డితో భేటీ తర్వాతే చంద్రబాబు గోదావరి–బనకచర్ల చేపట్టారని తెలిపారు. అందరూ కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్‌లో తనకు నీతులు చెబుతున్న నాయకులు, స్పందించాలని డిమాండ్ చేశారు. గోదావరి–బనకచర్ల అంశం వచ్చినప్పుడు పెద్దఎత్తున కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

**నాపై ప్రతాపం చూపితే ఎలా :** లీకు వీరుడా, లీకు వీరులా తెలియాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్? చేశారు. వెన్నుపోటు పొడవడం తన లక్షణం కాదని, నేరుగానే పోరాడతానన్నారు. తాను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. లేఖలో తాను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుగా ఉందా? అని ప్రశ్నించారు. కడుపులో విషం పెట్టుకొని బయటకు నవ్వుతూ ఉండనన్న ఆమె, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లు అయ్యారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రికి వందల లేఖలు రాశాను తప్పేమిటన్న కవిత, దొంగలను పట్టమంటే చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని నిలదీశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 30-05 - 2025

# దంతూరి గ్రామంలో బూరుకుంట పరిధిలోని భూమిని కాపాడండి

అధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్య వైఖరి వీడాలి

సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ




**భువనగిరి/పోచంపల్లి, తెలంగాణ సేన న్యూస్:** పోచంపల్లి మండలంలోని దంతూరి గ్రామంలోని బూరుకుంట పరిధిలో వున్న ఏడు ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమిని అక్రమంగా కొంతమంది భూకబ్జాదారులు ఆక్రమించుకున్నారని, దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ నాయకులు పగడాల శివ డిమాండ్ చేశారు. దంతూరు గ్రామంలో బూరుకుంటని పరిశీలించిన సందర్భంగా పగడాల శివ మాట్లాడుతూ ఈ బూరుకుంట కట్ట తెగి గండిపడేలా చేశారని, తదనంతరం ఈ కుంటను పూడ్చేసి దాదాపు 7 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమిని, శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన రైతుల పేరుతో కొంతమంది రియల్ ఎస్టేట్ దారులు కబ్జా చేశారని, దీనిపై ఇదివరకే అధికారులకి తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కుంట పూర్తిగా కనబడకుండా పోయే ప్రమాదం ఉందని, ఇక్కడి ప్రజాప్రతినిధులు సైతం ఆ కబ్జాదారులతో చేయి కలిపి ఈ చర్యకు పూనుకున్నారని, గ్రామస్తులు అధికారులకు దీనిపై వివరించినా కూడా ఏమాత్రం స్పందించడం లేదంటే అధికారులకు కూడా దీనిలో భాగం ఉందని అనుకోవాల్సి వస్తుందని, ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో చెరువుల్లో కబ్జా ఉన్న భవంతులను కూల్చి వేస్తూ, మూసి ప్రక్షాళన, నదుల ప్రక్షాళన, చెరువులు కాపాడుతామని ప్రకటనలు చేస్తుంటే, ఇక్కడ మాత్రం ఉన్న కుంటని పూడ్చివేసి దాన్ని ఆక్రమించుకొని సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చోద్యం చూడడం మానేసి, పర్యావరణ రక్షణ కోసం, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోవడం కోసం ఈ విషయాన్ని పరిశీలించి ఈ భూమిని రక్షించాలని లేనిపక్షంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో, గ్రామ ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, పాక లింగస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లోయపల్లి గ్రామంలో, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**రంగారెడ్డి, తెలంగాణ సేన న్యూస్:** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రములో నిరుపేద కుటుంబాలకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల, రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దోసపాటి, రంగయ్య సినియర్ నాయకులు దోసపాటి, బాలమణి గారికి 62,000 చెక్కును పార్టీ సినియర్ నాయకులు దండేటికర్, మహేందర్ జీ గారి చేతుల మీదగా సీఎం రిలీఫ్ పండ్ చెక్కు ని మహేందర్ జీ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోతిరామ్ నాయక్, చెరుకు సత్యనారాయణ, దోసపాటి దాసు, దండేటికార్, రాంచందర్ జీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాదగోని శివ, శంకర్, లోయపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాక్స్ డైరెక్టర్, వేణుగోపాల్ రావు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు కే. బాలు నాయక్. జీ. నవీన్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పిటిఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు




**తెలంగాణ సేన న్యూస్:** ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, వెంకంబాయితండ గ్రామ మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ తనయుడు, పిటిఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు .ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ళు, ఆనందంగా జీవించాలని, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని, ఎంతోమంది నిరుపేదలకు తన సేవ ట్రస్ట్ తరపున ఎన్నో ఆర్థిక సహాయ, సహకారాలు చేస్తూ, పేద ప్రజల హృదయాలను గెలుస్తున్న తరుణ్ నాయక్ కి గ్రామ ప్రజలు, బంధుమిత్రుడు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాస్టరమ్మల ఫెలోషిప్ అధ్యక్షురాలిగా గ్రేస్ కుమారి ఎన్నిక



**ఎల్బీనగర్, తెలంగాణ సేన న్యూస్:** ఎల్బీనగర్ లోని పాస్టరమ్మల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్బీనగర్ పాస్టరమ్మల ఫెలోషిప్ పని చేయాలని ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఫౌండర్ చైర్మన్ ఆర్చ్ బిషప్ డాక్టర్ %మీా% దయానంద్ అన్నారు. ఎల్బీనగర్ లోని జీసస్ గ్రేస్ మినిస్ట్రీస్ లో పాస్టరమ్మల ఫెలోషిప్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం అర్చ్ బిషప్ దయానంద్ పర్యవేక్షణలో, పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు %ూదీ% ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఫెలోషిప్ నూతన అధ్యక్షురాలుగా గ్రేసీ కుమారి, ప్రధాన కార్యదర్శిగా సుచరిత, కోశాధికారి శోభిక, వైస్ ప్రెసిడెంట్లుగా కృపా సుదర్శన్, గ్లోరీ, సూలమతి, సలహాదారులుగా బిషపమ్మ సరోజ, సంధ్యా రాణి, జాయింట్ సెక్రటరీలుగా కమలమ్మ, మార్తమ్మ, మాదవి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మ్యారీ, ఊర్మిళ, అసిస్టెంట్ ట్రెజరర్ గా ప్రేమలత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... మా పై నమ్మకంతో పాస్టరమ్మల ఫెలోషిప్ బాధ్యతలు అప్పగించిన ఫౌండర్ చైర్మన్ దయానంద్ కు, ఫెలోషిప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెలోషిప్ ను మరింతగా ముందుకు తీసుకుని వెళ్తామని, ఫెలోషిప్ సభ్యులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే పూర్తి వర్కింగ్ కమిటీ ని ప్రకటిస్తామని వారు తెలిపారు

## డివి నాయక్ అకాడమీపై కఠిన చర్యలు తీసుకోవాలి

కరెంట్ షాక్ తో మరణించిన కార్తీక్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రే షియా చెల్లించాలి

డియస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన మే 29 :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డివి నాయక్ అకాడమీ కోచింగ్ సెంటర్ లో గత రాత్రి కార్తీక్ 16 సవత్సరాల యువకుడు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం జరిగిందని,దానికి పార్టీ డివి నాయక్ అకాడమి యాజమాన్యం నిర్లక్ష్యం వలనే చనిపోవడం జరిగిందని నిర్లక్ష కారణంగా మరణించిన కార్తీక్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి అని డియస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో డియస్ఎఫ్ నేతలతో కలసి ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు...అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి చనిపోతే కనీసం బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా ఫోన్ స్విచ్ అప్ చేసుకొని పారిపోయాడని తెలిపారు..తక్షణమే డివి అకాడమీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..అనాధ శవంలాగా వదిలి పారిపోయిన డివి నాయక్ అకాడమీ..నిరుద్యోగ విద్యార్థికి 20 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు ప్రభుత్వం దయాగుణంతో స్పందించి విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కృషి చేయాలి అన్నారు.డివి నాయక్ అకాడమీ నీ తక్షణమే సీజ్ చేయాలి అని కోరారు,ఈ కార్యక్రమంలో డియస్ఎఫ్ ముహబూబాబాద్ జిల్లా నాయకులు తరుణ్,నరేష్,వినయ్, పవన్, గణేష్, అజయ్, సునీల్,మోహన్,నాగేష్,రాకేష్,ప్రవీణ్,కిరణ్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో వీడియో గ్రాఫర్ ల పై దాడులు చేస్తే సహించేది లేదు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన ,మే 29 :** తమ కుటుంబ జీవనాధారం కోసం శుభకార్యాలలో ,వృత్తి పరంగా ఫోటో ,వీడియో తీస్తున్న వారిపై దాడులు చేస్తే సహించేది లేదని, అసోసియేషన్ హెచ్చరించింది. బుధవారం మేడిపల్లి పెళ్లి లో దాడి చేయడానికి తీవ్రంగా ఖండించారు. గురువారం వీడియో ఫోటో గ్రాఫర్ భువనగిరి మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, నిరసన కార్యక్రమం చేపట్టారు.పెళ్లిల లో ఫోటోగ్రాఫర్ తన వృత్తి రీత్యా తన పని తాను చేసుకుంటూ ఉండగా, పెళ్లికి వచ్చిన ఇతర బంధువులు వ్యక్తులు మద్యం సేవించి మొబైల్ ఫోన్ లో ఫోటోలు తీయాలని దురుసుగా ప్రవర్తించి దాడులు చేయడం సరి అయింది కాదు అన్నారు. ఇకముందు ఇలాంటివి జరిగితే అసోసియేషన్ తరపున పోలీసులకు ఫిర్యాదు చేస్తాం అన్నారు. రాష్ట్ర జిల్లా మండల ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండలం అధ్యక్షులు రావుల నాగరాజు, కోశాధికారి నగేష్, జిల్లా సహాయ కార్యదర్శి కేసు దశరథ , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తతతో ఏర్పాట్లు చేపట్టాలి

రెవిన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన ,మే 29 :** జూన్ 6 న ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ,ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఏర్పాట్లు చేయాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి ఆదేశించారు. గురువారం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోలీస్ ,రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్,అర్ అండ్ బి ,ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్ , వైద్య శాఖ,మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , డిపిఆర్ఓ,సివిల్ సప్లై ,వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు.వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో పని చేయాలని, పకడ్బందీగా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ శోభారాణి, డి ఆర్డి ఓ నాగిరెడ్డి, ఎస్సీ ఇరిగేషన్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి సాయి కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ఏసిపి నర్సింలును కలిసిన ఆర్యవైశ్య నాయకులు




**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎసిపి గా ఇటీవల బాధ్యత చేపట్టిన ఎసిపి నర్సింహులు సార్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు తోట బిక్షపతి, ఆదిమూలం నారాయణ, అంతునూరి శివకుమార్, గుడాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన భాస్కర్ రెడ్డి



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన మూడు కుటుంబాలకు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గురువారం బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి అందజేశారు, కోడూరి చంద్రకళ 54,000/- , నాయిని గొండ స్వామి 60,000/- సోక్కుల కేశవరెడ్డి 24,000 రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందజేయడం జరిగింది అని భాస్కర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో కోడూరు కరుణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శరీర దారుఢ్యం మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

దేశబోయిని నర్సింలు




**తెలంగాణ సేన :** క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింలు అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల కొడకండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లా యువజన సంక్షేమ మరియు క్రీడల శాఖ సహకారంతో వ్యాయామ ఉపాధ్యాయురాలు విశాల ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్ లో ఉచిత వేసవి క్రీడా శిబిరంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మానసికొల్లాసం, శారీరక ఎదుగదల ఎంతో అవసరమని ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు బాలలు గొప్ప ఆశయం ఏర్పకొని సాధన దిశలో ప్రయాణించాలని చెడు అలవాట్లకు లోనుకావద్దని చిన్నచిన్న విషయాలకు క్రుంగిపోయి ఆత్మహత్యలకు పలుపడవద్దన్నారు. హ్యాండ్ బాల్ వేసవి శిబిరంలో మెలకువలు నేర్చుకొని పరిణితి సాధించి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ విశాల , క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అత్యవసర మందులు సామాగ్రి అందుబాటులో ఉంచండి

గ్రామపంచాయతీ మునిసిపాలిటీ ల లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 29 :** కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, అధికారులు అప్రమత్తంగా ఉండాలి అని ,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, విద్యా సంవత్సరం ప్రారంభం కానుందని, ముందే అన్ని పాఠశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శానిటేషన్ చేపట్టాలన్నారు. ప్రజలు ప్రభుత్వ సూచనలను పాటించి తమ చుట్టూ పరిశుభ్రతను ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రైనేజీలు వాగులు వంటివి పొంగ కుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులలో మలేరియా, డెంగ్యూ, విరేచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులకు అవసరమైన ఔషధాలు, పరీక్షా కిట్లు, ఇతర సామాగ్రి నిల్వ చేయాలని సూచించారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలనీ, అన్ని పాఠశాలలు, కార్యాలయాలు , ప్రభుత్వ భవనాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి వాటిని శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమల కుట్ట కుండ నీటి నిల్వ లేకుండా చూడాలి అన్నారు. సబ్ యూనిట్ ఆఫీసుర్లు అందరు సమయానికి ఫాగింగ్, స్ప్రే లాంటి చర్యలు చేపట్టాలన్నారు. కీటకాల ద్వారా వ్యాపించే వెక్టార్ బోర్న్ డిసీజెస్ ఐన మలేరియా, డెంగ్యూ, చికె న్ గున్య, జికా వైరస్, ఫైలేరియా , జపనీస్ ఎన్సెఫలైటిస్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆశా, ఏఎన్ఎమ్, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక సంఘాలు కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వ్యాధుల నివారణపై ఆరోగ్య విద్య ఇచ్చే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తాగునీటి మూలాల పరిశుభ్రత, క్లోరినేషన్, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో పంచాయితీలు, గ్రామ నీటిపారుదల శాఖలు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిల్లను పరీక్షించి వాటిలో క్లోరిన్ స్థాయిలు, బ్యాక్టీరియా ఉనికిని నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రజల ఆరోగ్యం మరియు భద్రతకు సంబంధించి వర్షాకాలాన్ని సురక్షితంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యం. మనోహర్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు జిల్లా 24 గంటల క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రవాహ ప్రాంతాల్లో తగిన హెచ్చరికలు పెట్టాలని సూచించారు. అలాగే జిల్లా కేంద్రం లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూములు ఏర్పాట్లు చేయడం జరిగింది అని . సందర్భంగా జిల్లా లోని సంబందిత శాఖలు ఐన మున్సిపాలిటీలు, పంచాయతీలు, విద్యాశాఖ, బీసీ,ఎస్సీ,గిరిజన సంక్షేమ శాఖలు, ఐసిడిఎస్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్ తదితర శాఖలు తమ తమ స్థాయిలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తో సమన్వయంతో వాటిని అమలు చేయాలని కోరారు . ప్రతి శాఖ సిబ్బంది, విద్యార్థులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ సునంద, ఆర్ డ బ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 30 -05- 2025

# ఇక మా ఇల్లు ఇందిరమ్మ ఇల్లు

## మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన సిద్ధబోయిన కోటమ్మ

**కొత్తగూడ & గంగారం తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు ప్రతి నిరుపేద కుటుంబానికి అర్హులైన వారందరికీ విడుతలుగా.. సొంత ఇంటి కళను నిజం చేసే దిశగా ప్రతి నిరుపేద కుటుంబానికి అందించే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు నేడు రెవెన్యూ శాఖ & గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి ఆదేశాల మేరకు నేడు గంగారం మండలంలో సిద్ధబోయిన కోటమ్మ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో భాగంగా వారి కుటుంబానికి మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు నేడు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు గడిచిన పది ఏళ్లలో ఏ ఒక్క నిరుపేదస్తులకు డబుల్ బెడ్ రూమ్ రాలేదు ముఖ్యంగా



ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు అదే డబుల్ బెడ్ రూమ్ లేని గ్రామాలు చాలా ఉన్నాయి ప్రతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రభుత్వపరంగా అందించే ప్రభుత్వం అది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ప్రతి గ్రామంలో అధికారులతో నిస్వార్ధంగా పూర్తి ప్రణాళికతో సర్వే చేసి అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సిద్ధబోయిన కోటమ్మ మాట్లాడుతూ... ఎన్నో ప్రభుత్వాలు చూసాము కానీ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మాకు సంక్షేమ పథకాలు అందాయి నేడు మళ్లీ మాకు ఇందిరమ్మ రాజ్యంలోనే మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రెవెన్యూ శాఖ & గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు ప్రత్యేకంగా ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ పై దాడి చేసిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పై చర్య తీసుకోవాలి


## తుడుం దెబ్బ

కొత్తగూడ తెలంగాణ సేన : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మి గ్రామం లో తేదీ 27.05.2025 రోజున సాయంత్రం 06:00 గంటలకు ఆదివాసీ కోయ వ్యవసాయ రైతు అయిన అయిలబోయిన కాంతారావు అనే రైతును కొత్తగూడ మండలం రేంజ్ పోగుళ్ల పల్లి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అల్లునూరి రాజేష్ తన సిబ్బంది తో ఇంట్లో ఉన్న కాంతారావు నీ బలవంతంగా ద్విచక్ర వాహనం పై రేంజ్ %శీటటఱవ% కీ తీసుకు వచ్చి చీకటి గదిలో బంధించి అసభ్య పదజాలం తో బూతులు తిడుతూ కొట్టడం జరిగింది.అనంతరం,ఇట్టి విషయాన్ని బయట ఎవరికైనా చెపితే చంపుత అని బెదిరించి భయబ్రాంతులకు గురి చేసి రాత్రి 11 గంటలకు వదిలి పెట్టారు ఇట్టి విషయం ని బలవంతంగ వీడియో చిత్రికరించడం జరిగింది.ఇట్టి విషయాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" దృష్టికి రావడంతో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆగబోయిన



రవి జరిగిన సంఘటనపై మాట్లాడుతూ ఆదివాసీ లకు అడవీకి విడదీయారని అనుబంధం ఉంది. పూర్వం నుండి ఆదివాసీలు అడవి పై ఆధార పడి జీవన విధానం కొనసాగిస్తున్నారని, ఆదివాసీలకు అటవీ హక్కుల చట్టాలు ఉన్నాయి. ఆదివాసీలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కీ వ్యతిరేకం కాదని ఆదివాసీ రైతులు తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి గాని చట్టాన్ని అటవీ శాఖ అధికారులు చేతుల్లోకి తీసుకోకూడదు.కాంతారావు నీ ఇంటి నుంచి తీసుకు వచ్చి కొట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సదరు అధికారులను సస్పెండ్ చేయాలనీ "తుడుం దెబ్బ" నాయకులు డిమాండ్ చేస్తూ కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ కీ మెమోరాండం ఇవ్వడం జరిగింది. కాంతారావు ను అనవసరంగా కొట్టిన సెక్షన్ అధికారి అల్లునూరి రాజేష్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వడం జరిగిందని తక్షణమే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో తుడుం దెబ్బ నాయకులు సువర్ణ పాక వెంకట రత్నం, కుంజ నర్సింగ రావు చుంచ శ్రీను, బీర బోయిన చెన్నయ్య, ముస్మి గ్రామ రైతులు కాంతారావు, ఐలబోయిన నరేష్, నర్సింగ రావు, గట్టి రమేష్, సురేష్, నాగేంద్ర బాబు,పద్మ, లక్ష్మి శారదా, సుశీల మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటనలో ఉన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట తెలంగాణ సేన :** జూన్ 1న అమెరికాలోని డల్లస్ నగరంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభ కోసం అమెరికాలో పర్యటిస్తు సన్నాహాక సమావేశాలు నిర్వహిస్తు న్నా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈరోజు టెక్సస్ రాష్ట్ర రాజధాని హుస్టన్ నగరానికి సమీపంలో ఉన్న అంతర్జాతీయ నాసా పరిశోధన కేంద్రాన్ని మరియు ఎలెన్ మాస్క్ కు సంబంధించిన స్పేస్ ఎక్స్ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. అగ్రికల్చర్ అండ్ ఫామ్ మేకనైజేషన్ యూనివర్సిటీ వ్యవసాయ పరిశోధన యూనివర్సిటీని సందర్శించారు , అనంతరం వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో మాట్లాడారు..ఆధునిక వ్యవసాయం మరియు నూతన వ్యవసాయ పద్ధతులను, వ్యవసాయ పరికరాల పనితీరును అడిగి తెలుసు కున్నారు. హుస్టన్ నగరంలో ఉన్న (యూనివర్సిటీ ఆఫ్ హుస్టన్) ను సందర్శించి హ్యూమన్ రిసోర్స్ అండ్ డెవలప్మెంట్( లో లేటెస్ట్ డెవలప్మెంట్ ఆక్టివిటీస్ పై అడిగి తెలుసుకున్నారు.

# వికాస తరంగిణి హుజురాబాద్ వారి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన గుళికల వితరణ



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి మే 29 :** శ్రీశ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ రామానుజ స్వామి వారి దివ్య ఆశీస్సులతో మన హుజురాబాద్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో పుష్యమి నక్షత్ర రోజున అనగా తేదీ 31/05/2025 శనివారం రోజున ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు స్వర్ణ అమృత ప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించడానికి హుజురాబాద్ వికాస తరంగిణి నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ స్వర్ణామృత ప్రాశన గుళికలు ఆరు నెలల పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆయుర్వేదిక గుళికలతో పిల్లల మానసిక సామర్థ్యాలు, జీర్ణశక్తి నీ మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుందనీ, చర్మానికి నిగారింపును ఇస్తుందనీ, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, మేధాశక్తిని పెంచుతుంది, శరీర క్రియలను వేగవంతం చేస్తుంది, మాటలు ఆలస్యంగా వస్తున్న పిల్లలకు సహాయపడుతుంది, గ్రహదోషాలను దూరం చేస్తుంది, అతి ప్రవృత్తి గల పిల్లలను నియంత్రిస్తుంది, ఆటిజమ్ ను ఎదుర్కొనే శక్తిని ఇస్తుందన్నారు. ఈ గుళికలు కుల మత భేదాలతో సంబంధం లేకుండా ప్రతినెల మన హుజురాబాద్ లోని శ్రీ సీత రామచంద్రస్వామి వారి ఆలయంలో పుష్యమి నక్షత్రం రోజున ఉదయము ఏడు గంటల నుండి 10 గంటల మధ్యన ఇవ్వడంజరుగుతుందన్నారు. ఈ గుళికలను వేసుకోవడానికి అరగంట ముందు మరియు అరగంట తర్వాత ఏమి తినకుండా ఉండవలెననీ, కావున హుజురాబాద్ పట్టణ ప్రజలు, పిల్లల ఆరు నెలల నుండి 16 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ఈ మహత్తర కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై ముందుకు రావాలని కోరుకుంటున్నామన్నారు. పుష్యమి నక్షత్రం నాడు చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు తద్వారా అన్ని మూలికల యొక్క ఔషధ విలువల శక్తి పెరుగుతాయనీ ఇది ఔషధ శక్తిని పెంచుతుందనీ మరియు రోగనిరోధక శక్తిని మరియు పిల్లల జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుని అందువల్ల ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఈ యొక్క ఔషధాన్ని అన్ని వికాస తరంగిణి కేంద్రాల్లో మరియు ఉమ్మడి వరంగల్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారి సౌజన్యంతో హుజురాబాద్ వికాస తరంగిణి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరాచారులు, వికాస తరంగిణి హుజురాబాద్ శాఖ సభ్యులు యతిపతి అరుణ్ కుమార్, డాక్టర్ దివిటీ అంజనీదేవి, చిదురాల శ్రీనివాస్, చెరుకుపల్లి శ్రీవాణి, యతిపతి నిరంజన్ కుమార్, అక్కినపల్లి శ్రవణ్, కుమారస్వామి, చల్లూరి శ్రీధర్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ కాగర్ ను వెంటనే ఆపాలి

**నర్సంపేట తెలంగాణ సేన :** ఈరోజు నర్సంపేట లోని సిపిఐ (ఎంఎల్) పార్టీ కార్యాలయంలో జూన్ 1-2025 రోజున నర్సంపేట లోని సిటిజన్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపాలని, మధ్య భారతంలో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను నిలిపివేయాలని, ఆ ప్రాంతంలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న బూటకు ఎన్కౌంటర్లపై సుప్రీం కోర్ట్ జడ్జి చే విచారణ చేపట్టాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కోరుతూ తెలంగాణ రైతు కూలీ సంఘం, ఏఐకేఎంకేఎస్, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుండి జరుగు సదస్సును ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డిలు ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. నాడు బ్రిటీష్ తెల్ల దొరలు అటవీ ఖనిజ సంపదలను దోచుకుని వెళుతుంటే ఆదివాసీలు, గిరిజనులు ఎదురు తిరిగారు. భారతదేశంలోని అటవీ ఖనిజ సంపదలను, వజ్రాలను, బంగారుగనులను సైతం బ్రిటీష్ వారు కొల్లగొట్టారు. నాడు బ్రిటీష్ వారి దాస్టికాన్ని కొమరం భీమ్, బిర్సా ముండా, రాంజీ గోండు, అల్లూరి, అజాద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తదితరులు ప్రశ్నించారు. వలస పాలన వ్యతిరేకంగా పోరాడుతూ తుపాకీ గుళ్లకు గుండెల్లొడ్డారు. పురిత్రాలను గెలిచేశారు. మర తుపాకుల్ని మట్టి కనిపించారు. వారి అమరత్వం ఆదివాసీలను, గిరిజనులను చైతన్యపరిచింది. పోరుబాటల్లో ప్రజలు ఉవ్వెత్తున దుంకేలా వారి రక్తాన్ని మరిగించింది. పోరాడనిదే దాస్య సుంకలాలను ఛేదించలేమని ప్రజలంతా ఉద్యమించేలా ప్రేరేపించింది. దోపిడీలను తుద ముట్టించనిదే బానిస సంకెళ్లు తెంచలేమని ఉక్కు పిడికిళ్ళు బిగించి అక్రమ నిర్బంధాలను, అక్రమ కేసులను జైలు గోడలను బద్దలు గావించింది. ఫలితంగా తెల్లదొల్ల నుండి నల్ల దొరల చేతుల్లోకి అధికారం బదిలీ అయింది. దానినే ఈ



నల్ల దొరలు స్వాతంత్రం సిద్ధించిందని ప్రతి ఒక్కరికి కష్టాలు తీరాయని, దోపిడీ పోయిందని, స్వేచ్ఛగా జీవించవచ్చని, ప్రజాస్వామ్యం పరిణవిల్ల పోతుందని గొప్పలు పలికారు. అవన్నీ నీటి మీది మూటలు గానే మారాయి. బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడాబడా నిరంకుశ పాలకులు, కార్పొరేట్లకు ఈ దేశాన్ని టోకుగా అమ్మడం మొదలుపెట్టారు. పీడితులను, తాడితులను నిరంతరం దోపిడీ చేస్తున్నారు. ఒక మనిషిని వేరొక మనిషి, ఒక తెగను మరొక తెగ, ఒక జాతిని వేరొక జాతి, ఒక సమూహం మరొక సమూహాన్ని తుదముట్టించే చర్యలకు తెగబడుతున్నారు. కులం, మతం వికృత రూపం దాల్చింది. దేశంలోని కులాల మధ్య కుంపట్లను రగిలించాయి. మొత్తం విద్వేషాలు రెచ్చగొడుతూ ఫాసిజం రూపంలో విజృంభిస్తుంది. నేడు దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం టోకుగా దొంగిలిస్తున్నారు. స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారు. నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడీ పద్ధతులను ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. విభజించు-పాలించు ద్వందనీతిని అవలంబిస్తున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను మోడీ షా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయి. అక్కడ జీవిస్తున్న ఆదివాసి గిరిజన గ్రామాలను తగలబెడుతున్నాయి. వారందరిని బేస్ క్యాంపులో బందీలుగా నిర్బంధిస్తున్నాయి. సాల్వాజుడుం ఆపరేషన్ కగారు పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయి. చతిస్గడ్ రాష్ట్రంలో ఆదివాసులను ఎన్కౌంటర్ల పేట హత్య గావిస్తున్నాయి. ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హత మారుస్తున్నాయి. ఈ క్రూరమైన హత్యాకాండను భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు, ఉద్యమకారులు, ఆలోచనపరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని కోరుతున్నాము. వేల సంవత్సరాలుగా అక్కడే పుట్టి అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీలను హత్య చేయడాన్ని సుప్రీంకోర్టు సుమోటో కేసుగా చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విచారించి ఈ మారణకాండను ఆపాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. ఆదివాసి ప్రజలు జల్, జంగల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారు. వారు ఈ దేశ సంపదను కాపాడుతున్నారు. కానీ బ్రిటీష్ వారు బదలాయించిన అధికారాన్ని చేత బట్టిన బడా బూర్జ్వ, బడా భూస్వామ్య బడా నిరంకుశ పాలకులు కార్పొరేట్లతో, మల్టీ నేషనల్ కంపెనీలతో, ఆదాని, అంబానీలతో చేతులు కలిపి ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను, గిరిజనులను నిరుపేదలను చంపుతున్నది. ఖనిజ సంపదలను దోచుకుంటున్నది. దీనిని ప్రశ్నించే గొంతులను కలాలను నలిపి వేస్తున్నది. వారిపై ఉక్కు పాదం మోపుతున్నది. మేధావులను, ఉద్యమకారులను, ప్రగతిల శక్తులను తమ కిరాయి గుండాలచే చంపుతున్నది. మణిపూర్, అస్సాం పంజాబ్, కాశ్మీర్ తదిత రాష్ట్రాల్లో మతాలను రెచ్చగొట్టి అంతులేని హత్యాకాండకు పూనుకుంటున్నాది.

# విద్యారంగానికి మాటలు కాదు బడ్జెట్ కావాలి

## టిపిటిఎఫ్ జిల్లాఉపాధ్యక్ష్యులు మల్లెల. సాంబయ్య.



**కొత్తగూడ తెలంగాణ సేన :** విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతామని నోటిమాటలు తప్ప ఆచరణ ఉండటం లేదని, ఇస్తున్న హామీల అమలుకు అవసరమైన నిధులు కేటాయించడంలో మాత్రం వెనకడుగు వేస్తున్నారని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య అన్నారు. ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవం కొత్తగూడ, గంగారం మండలాల బాధ్యులు తీగల రమేష్, మేడ నరసింహారావు, అయిలబోయున శ్రీకళ గారల ఆధ్వర్యంలో కొత్తగూడ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద టీపీటీఎఫ్ జెండాను ఎగురవేశారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ విద్యారంగానికి 15% బడ్జెట్ కేటాయిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి అందులో సగం మాత్రమే ఇస్తున్నారని మాటకు, చేతులకు పొంతన ఉండడం లేదన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా కొత్తరకం పాఠశాలను నెలకొల్పి అప్పటికే ఉన్న పాఠశాలను బలి పెడుతున్నారని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న సమీకృత గురుకులాలు, యంగ్ ఇండియా స్కూళ్లకు పిల్లలను ఎక్కడినుండి తెస్తారని ప్రశ్నించారు. గ్రామాలలో ఉన్న బడులలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా పట్టణ ప్రాంతాలలో ఆకాశ హార్మ్యాలు నిర్మిస్తే అందరికీ విద్య అనే ప్రాథమిక హక్కు కు తూట్లు పొడిచినట్లేనని అన్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించి టీచర్ల ఏకాగ్రత ,శ్రద్ధ పిల్లల మీద మాత్రమే పెట్టే ప్రశాంత వాతావరణం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. సమస్యల పరిష్కారం కోసం అడిగితే ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేయడం సరికాదని అన్నారు. బడిబాటను మొక్కుబడిగా కాకుండా ప్రజా ప్రతినిధులు అధికారుల భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యాదగిరి, రవి ,భరత్, సూర్యనారాయణ ,రమేష్, సాంబయ్య ,ప్రశాంత్ పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజీ లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లా గా గుర్తింపు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన ,మే 29 :** అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు బిల్లులను త్వరిత గతిన చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ కు మహిళా సమైక్య అధ్యక్షురాలు రేణుక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జిల్లా సమాఖ్య కార్యాలయము లో ముఖ్య అతిథిగా రెవెన్యూ కలెక్టర్ వీరారెడ్డి నూతనముగా నిర్మించనున్న జిల్లా సమాఖ్య భవనము కలెక్టరెట్ సముదాయములో నిర్మించుటకు స్థలము కేటాయించాలని, అమ్మా ఆదర్శ పాఠశాల పనులకు సంబందించిన బిల్లులు త్వరిత గతిన చెల్లింపులు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతము ఉన్న జిల్లా సమాఖ్య భవనం కు చెందిన స్థలమునకు పూర్తి స్థాయి హద్దులు నిర్ణయించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కు ధన్యవాదములు తెలిపారు. మహిళా సంఘాలకు లోన్ ఇప్పించుట , చెల్లించుట లో బ్యాంక్ లింకేజి విషయములో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జిల్లాగా ప్రశంసలు పొందేందుకు సహకరించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి కు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సమావేశములో జడ్పీ సీఈఓ శోభారాణి, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, డిపిఓ సునంద,డి. పి. యమ్. లు మరియు ఏ. పి. యమ్ లు, అన్ని మండలాల మహిళా సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాజమాత అహల్యా బాయి స్మారక నారీ శక్తి పురస్కారాల ప్రదానం



**బన్సీలాల్ పేట్, మే 29 :** రాజమాత అహల్యా బాయి హెూల్కర్ త్రిశతాబ్ది (300) జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం పద్మారావు నగర్ లో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అహల్యా బాయి హెూల్కర్ గారి త్రిశతాబ్ది జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నారీ శక్తి సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సంధర్భంగా వివిధ రంగాలలో విశేష సేవ అందిస్తున్న 17 మంది మహిళలను సన్మానించి, అహల్యా బాయి స్మారక పురస్కారాలు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు గుండగొని భారత్ గౌడ్ గారు మాట్లాడుతూ రాణీ అహిల్యాబాయి తన పరిపాలనా కాలంలో ఎన్నో నూతన విధానాలు ప్రవేశపెట్టారని అన్నారు. అప్పట్లోనే కుటీరపరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి సంస్కరణలు తెచ్చారని అన్నారు. ఈ నారీ శక్తి సమ్మేళనంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ టి. రాజశేఖర్ రెడ్డి, బిజెపి మహంకాళి జిల్లా మాజీ అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బిజెపి మహిళా కార్పొరేటర్లు కేతినేని సరళ, చీర సుచిత్ర, కొంతం దీపిక, యం. సుప్రియ, ఎ. పావని, జి. రచనశ్రీ, కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు బాణుక నర్మద, జయంతి ఉత్సవాల సహ కన్వీనర్లు శారద, అనిత, కనకట్ల హరి అరవింద్, నాగేశ్వర్ రెడ్డి, అనూష, బీజేపీ మీడియా ఇంచార్జ్ రాముపర్మ, డివిజన్ అధ్యక్షుడు ఆర్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

## హుజూరాబాద్ ఏసిపి, మున్సిపల్ కమిషనర్ కు విన్నపం






**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి మే 29 :** హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణ కు అది .కారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ అజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుల సంఘాల నాయకులతో కలిసి హుజూరాబాద్ ఏసిపి మాధవి, మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూ రాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు మృత్యువాత చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ఇటీవలే ఈ విషయం పై విశాల భారతి పత్రికలో ప్రత్యేక కథనం ప్రచురణ కావడం జరిగిందని తెలిపారు.హుజూరాబాద్ చౌరస్తాలో ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి మరణించిన సంగతి అందరినీ కలచివేసిందని ఇలాంటి సంఘటనలు హుజూరాబాద్ గతంలో చాలా చోట్ల జరిగాయని అన్నారు. హుజూరాబాద్ చౌరస్తా లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి, జమ్మికుంట కు వెళ్లే మార్గం, బస్సు డిపో,సైదపూర్ క్రాస్, పరకాల క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చును అని, మేజర్ ప్రాంతాల్లో సిసి కెమెరా లను అమర్చాలని కోరారు.బస్టాండ్ ప్రాంగణం మొదట్లో ఆటోలు,టూ వీలర్ వెహికిల్స్ ఉండడంతో బస్సులు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.దీంతో ఆ ప్రాంతం అంతా ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, భవిష్యత్తులో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోని ప్రజలు ప్రాణాలను కాపాడాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ తరపున కోరుతున్నామని అన్నారు.ఈ బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు తాదూరి మల్లేష్ గౌడ్, కూరపాటి రామచంద్రం, పంజాల వెంకటేశ్వర్లు, నిమ్మల ఇస్మాయినా, నాయి బ్రాహ్మణ సంగం డైరెక్టర్ నడిగోటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 30 - 05 - 2025

# జాయ సేనాపతి

చారిత్రక కాల్పనిక నవల



నీలాంబ ఉరివేసుకుని చనిపోయిన మరునాడే.. కళామందిరానికి వచ్చింది లలితాంబ. వెళ్లి దూరంగా కొందరు మహిళా కవయిత్రుల మధ్య కూర్చుంది. ఎక్కడో ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.. విడిపోయాయి. ఇద్దరి మధ్య పూర్తి నిశ్శబ్దం! అదొక నృత్త విన్యాసం.. దాని అర్థం ఆ పరమేష్టికే తెలియాలి!! జీవితం.. కనీసపు శారీరకతృష్ణ కూడా తీరని ఓ ఎండిన మోడుగానే బతుకు ముగిసిపోతుందా!? నీలాంబక్కను తల్పంపై అలా చూసేసరికి ఆరోజు లలితాంబ చేతిని తన గుండెకు తాకించడం తప్పయిందా?.. అప్పటికే తమమధ్య ఆమె కోరుకున్న భోగినీ పండుగ జరిగినట్లు భావించి ఆ సంతోషంలో.. శారీరక బాధల నుంచి విముక్తి కోరుకుని ఉరి వేసుకుందా!? అది కూడా ఖర్మకొద్దీ ఆ రోజునే.. ప్చ్! నీలాంబ మరణం కలిగించిన లోలోన ఘర్షణను మర్చిపోవడానికి అన్నట్లు ఈ పెళ్లిపనులు మీదికెత్తుకున్నాడు జాయచోడుడు. రాత్రింబవళ్లు మరో ఆలోచన రాకుండా అన్నీ తానై నిర్వహిస్తున్నాడు.కాకతీయ సామంత రాజ్యాలన్నీ కూడా గణపాంబ వివాహం తెచ్చిన ఉత్సవ వాతావరణంతో సంబరాలను జరుపుకొంటున్నాయి. సంబరాలతో పులకించిపోతోంది అనుమకొండ మహానగరం. నగరమంతా చలువ తాటాకులతో పెళ్లిపందిరులు వేస్తున్నారు. ఇక కాకతీయకోట, అందులో ఉన్న నియోగాలు, భవనాలు, రాజప్రాసాదాలు, రాజనగరి అన్నిటా సంతోష సందడులే. రాజనగరి మరీమరీ వెలిగిపోతోంది. రాజ్యమంతటా ఆనందసంద్రాలు పొంగి పొరలుతున్నాయి. పెళ్లి బరువు బాధ్యతల నడుమ కాబోయే కాకతీయ వారసులపై ఓ కన్నేసి ఉంచాడు జాయచోడుడు. ముఖ్యంగా పెద్ద మేనల్లుడు రుద్రమదేవుడు, రెండవ మేనల్లుడు మురారిదేవుడు.. వాళ్లిద్దరి కదలికలు, ఉత్సాహ ఉద్వేగాలు.. పెళ్లి సంబరాల్లో వాళ్ల ఆటపాటలు.. అన్నీ పరిశీలిస్తున్నాడు. హరిహరుడు, మురారి విసురునాడులోని గురుకులంలో యుద్ధవిద్యలు అభ్యసిస్తుండగా.. హరిహరుడు కాలధర్మం చెందాడు. మురారి అక్కడే చదువు కొనసాగిస్తున్నాడు. గణపాంబ పూర్తిగా రాజప్రాసాదంలోనే రాజగురువుల వద్ద చదువుకుంటుండగా.. రుద్రమదేవుడు త్రిపురాంతకం గోళకిమఠంలోని విద్యాకేంద్రంలో చదువుతున్నాడు. చదువుతోపాటు యుద్ధవిద్యల్లో కూడా నిష్ణాతుడని విన్నాడు. జాయచోడుని నాజూకు శరీరం రాలేదు గానీ.. అందంలో మేనమామకు తీసిపోడు మురారి. చుట్టూ పదిమంది మిత్రులను వెంటేసుకుని ఎప్పుడూ ఘొల్లుఘొల్లున నవ్వుతూ కేరింతలలో కనిపిస్తున్నాడు మురారి. రుద్రమదేవుడి పక్కన కూడా ఉన్నారు మిత్రులు.. కాదుకాదు అంతా మిత్రురాళ్లు! ఆశ్చర్యపోయాడు. రుద్రమదేవుడు.. గణపతి %-% సోమల దంపతుల ద్వితీయ సంతానం. చూపులకు ఏదో వింత శరీరుడిలా తోచాడు జాయచోడునికి. కాకతీయవంశానికి కాబోయే వారసుడు.. అతని ఆహార్యం వింతగా ఉంది. కంచుకంపై బంగారపు కవచం ధరించాడేమిటి? పరీక్షగా చూస్తే.. అది వక్షస్థలాన్ని నొక్కిపెడుతున్నట్లు! మరింత పరీక్షగా చూస్తే.. చూడకూడని యుక్తవయస్కురాలి యువ సమున్నతాలను దాచడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా తోచింది. సాధారణంగా యుద్ధవీరులైన మహిళలు అలాంటి కవచాలను ధరిస్తారు. కానీ యువ రారాజు, యుద్ధరంగంలో ఉన్నట్లు అక్క పెళ్లిసంబరాలలో దుస్తులపై కవచం ధరించడం ఏమిటి?! రుద్రమదేవుని జనన సమయంలో రాజ్యంలో చెలరేగిన వాద ప్రతివాదాలు గుర్తొచ్చాయి జాయచోడునికి. చతుష్పథం వద్ద మిత్రుల చర్చలు కళ్లముందు కదలాడాయి. ఇతనికోసమా అప్పట్లో రాజ్యమంతా అట్టుడికిపోయింది?! ఇతనా కాబోయే చక్రవర్తి? ఇతనా పరిణత రాజకీయవేత్త, రణరంగ నిపుణుడు, ఆయన కలలోకి వచ్చినా శత్రువు గుండె ఆగి మరణిస్తాడని కవులు కీర్తించే గణపతిదేవుని వారసుడు? అతణ్ని ఎగాదిగా చూసి జాయచోడుని ఆనందం ఆవిరైపోయింది. అప్పుడే రుద్రమదేవుడు కూడా జాయచోడుణ్ని పరిశీలనగా చూస్తున్నాడు. తననే చూస్తున్న రుద్రమదేవుణ్ని చూసి పలకరింపుగా నవ్వాడు జాయచోడుడు. అతను తిరస్కారంగా చూసి మూతి తిప్పుకొని వెళ్లిపోయాడు.

### దిమ్మెరపోయాడు జాయచోడుడు. వీరయువకుడు అలా మూతి తిప్పడం!??

అభినయాలు ఎన్నిరకాలో, ప్రతి శరీరభాగ కదలికలు ఎలా ఉండాలో సప్రమాణంగా చెప్పగల మహానాట్యకారుడు జాయచోడుడు విభ్రాంతి చెందాడు. ఆ మూతి తిప్పడం?? ఎటువెళ్లినా.. ఏమి చేస్తున్నా.. ఆ మూతి తిప్పుడు దృశ్యమే మరీమరీ జాయచోడుని కళ్లముందు కదలాడుతోంది. అతనిపై దృష్టిపెట్టాడు జాయచోడుడు. అతడు ఎవ్వరితో కలవడంలేదు. పక్కన ఇద్దరు పరిచారికలు అన్నీ సమకూరుస్తూ అతని వెన్నంటి ఉన్నారు. 'వెన్నంటి ఉన్నారు' అనే కంటే.. ఎవ్వరినీ కలవకుండా కాపలా కాస్తున్నారు అనొచ్చు.వెలనాడు కార్యాలయంలోనే పనిచేస్తూ జాయచోడుడు అనుమకొండ వచ్చిన నాటినుంచి తిరిగి ఆయన ఆంతరంగిక వార్తాహరుడుగా వ్యవహరిస్తున్న వృద్ధుడైన అంకమరట్టని పిలిచి రుద్రమదేవుని కదలికలు పరిశీలించమన్నాడు. మరునాడు అంకమరట్ట చెప్పాడు చెవిలో.. "యువరాజుగారిలో అబ్బాయి కంటే అమ్మాయి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయని యువకులే నవ్వుకుంటున్నారు. పైగా యువరాజుగారు యువకుల చెయ్యి తగిలినా చిరాకు పడిపోతున్నారట మహారాజా! ఇక భుజంపై చెయ్యి వేస్తే యుద్ధమేనట!". చలువపందిళ్లు వేస్తున్నచోట ఉన్నాడు రుద్రమదేవుడు. యువకులంతా కబుర్లు చెప్పుకొంటూ పనిచేస్తుంటే.. అతను మాత్రం ఇద్దరు చెలికత్తెల మధ్య చెంపకు చెయ్యి ఆన్చి విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నాడు. చెలికత్తెలు ఏదో చెప్తున్నారు. ముగ్ధ మనోహరంగా అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా నవ్వుతున్నాడు. నవ్వుతున్నప్పుడు ఆ బుగ్గలపై బుజ్జిబుజ్జి చొట్టలు చూడముచ్చటగా కనిపించీ కనిపించకుండా వచ్చి పోతున్నాయి. జాయచోడుని మనసంతా విచారం అలుముకుంది. రుద్రమదేవుడు కేవలం స్త్రీ అయితే ఎంత కన్నులపండువగా ఉంటుంది! తల్లిలా ఛాయ తక్కువైనా.. అందానికి తిరుగులేదు!!

### భగవంతుడా.. బావగారికి ఎంత పెద్ద పరీక్ష పెట్టావయ్యా!!

ప్చ్.. బావగారితో వీడి గురించి చర్చించాలి అనుకుంటూ గణపాంబ ఉన్న మందిరంలోకి ప్రవేశించాడు. ఎదురుగా గణపాంబను అలంకరిస్తున్నారు సైరంధ్రిలు, పుష్పలావికలు. సహకరిస్తూ హాస్యమాడుతున్న మిత్రురాళ్లు, బంధువుల్లోని యువతులు. అదొక యువ యవ్వన కెరటాలు ఎగసిపడుతున్న సంద్రం. ఆ మందిరమంతా విరిసిన నవ్వుల నవ సుమపరిమళంతో పల్లవించి ప్రవహిస్తోంది. 'తను ఆ యవ్వనప్రాయపు సవ్వడులను దాటిపోయాడేమో..' పలకరింపుగా నవ్వి వెనుదిరిగాడు. "మామా.." పిలిచింది గణపాంబ. ఆగి వెనుదిరిగి చూశాడు. గణపాంబ ఆత్మీయంగా పరిగెత్తుకు వచ్చింది. "వీడు.. నా తమ్ముడు. రుద్రమదేవుడు!". "ఆరోజు తండ్రిగారు పరిచయం చేశారుగా పెద్దతల్లి. కానీ, మాట్లాడలేదు" అన్నాడు రుద్రమదేవుణ్ని ఎగాదిగా చూస్తూ. "రుద్రా.. జాయచోడదేవుడు మామ. వినే ఉంటావు. దైవం ప్రసాదించిన మామ. ఎవరికోగానీ, ఇలాంటి మామ దొరుకడు. మహాయోధులు, మహానాట్యకారులు కూడా. అంతేకాదు తండ్రిగారికి అత్యంత నమ్మకస్తులు.." గొప్పగా చెప్పింది గణపాంబ. "విన్నాను. విన్నాను. పిఠాపుర యుద్ధంలో తండ్రిగారికి ఆయుధం అందించిన తీరు తండ్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. త్రిపురాంతకంలో మా యుద్ధగురువులు కూడా మామ ప్రతిభను పాఠాల వేళ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు దగ్గరగా చూస్తున్నాను" అన్నాడు రుద్రమదేవుడు తిప్పుకొంటూ.అతని గొంతు.. హతవిధీ! ఎంత అన్యాయం చేశాడు దేవుడు. గొంతుకూడా స్త్రీలాలిత్యంతో ఎంత శ్రావ్యంగా ఉంది! రాత్రి ఆంతరంగిక మందిరంలో గణపతిదేవుడితో అన్నాడు జాయచోడుడు. "రుద్రమదేవుడి అంశంలో.. దేవుడు అన్యాయం చేశాడు బావగారు!". పెళ్లి ఏర్పాట్లలో చాలా అలసిపోయినట్లు ముఖం పెట్టాడు గణపతిదేవుడు. "వాడు.. అక్కడే ఇంకా బాగాచదివి ప్రవర్ధిష్ణువు కావాలి. కానీ, అక్కపెళ్లి చూడాల్సిందేనని పట్టుబట్టి మరీ వచ్చాడు. ప్చ్! నిద్ర వస్తోంది జాయా.." అన్నాడు ఆవులిస్తూ. ఆయన ముక్తసరిగా సంభాషణ ముగించి.. 'వెళ్లిపో!' అన్నట్లు మాట్లాడటం ఆశ్చర్యపరచింది. మరునాడు రాజనగరిలో వివాహనికొచ్చిన అతిథులకు నాట్య ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. మొదటి ప్రదర్శనే జాయచోడుని నృత్తం. తొలి ప్రదర్శన కావడం.. అదీ జాయచోడుడు నర్తించనుండటంతో రాజనగరి నాట్యమండపం కిక్కిరిసిపోయింది.అందరూ ఆయన నృత్త విన్యాసాన్ని శారీరక కదలికలను విభ్రాంతితో చూస్తున్నారు. సాక్షాత్తూ నటరాజు కైలాసం వీడి అనుమకొండ వచ్చినట్లు.. ఆడుతున్నాడు జాయచోడుడు. కానీ, అతనిలో ఏకాగ్రత లేదు. భావప్రకటన విరుద్ధంగా ఉంది. పాద ముద్రలు తడబడుతున్నాయి. హస్తముద్రలైతే ఘోరం. కానీ, ప్రేక్షకులు ఎప్పటిలాగే విస్మయంతో చప్పట్లు కొట్టి ఆయనను అభినందనలతో ముంచెత్తారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయాడు జాయచోడుడు. మొదటిసారి తను నృత్తంలో తప్పటడుగులు వేశాడు. నటుని తాదాత్మ్యత కోల్పోయాడు. విన్యాస విచిత్రాలకు మాత్రమే సాధారణ ప్రేక్షకులు మైమరుస్తారు. కానీ నాట్య ప్రవీణులు చూస్తే ముఖాన ఊస్తారు. పూర్తిగా ఘోరమైన మార్గినృత్తం. దీనికంటే ఓ మారుమూల పల్లెటూరిలో దేశీ ప్రదర్శన ఉత్తమం. తల వంచుకుని రంగమండపం దిగిపోతున్న జాయచోడుడు.. ప్రేక్షకుల్లో ఓ యువతి తనను పరికించి చూడటం గుర్తించాడు. ఎవరీమె? ఎక్కడో చూచినట్లు తెలుస్తోంది. ఎవరీమె.. ఎవరై ఉంటారు?.. ఆమె చేతులు జోడించి అభినందనగా చప్పట్లు చరచి తిరిగి చేతులు జోడించి నమస్కరించి అభినందనగా చూసి మాయమైంది.ఆ పిల్లను చూశాక అతని నృత్త విఫలత తాత్కాలికంగా పక్కకుపోయింది. ఎవరీ పిల్ల?! ఎక్కడ చూశాను అనే ఆలోచన పెరిగిపోయింది. వివాహం క్రతువు పదిరోజులు. ముందువెనకా సంబరాలు మొత్తంగా నెలరోజులు. ఇటు వియ్యాలవారి ఆచార వ్యవహారాలను సమాదరిస్తూ, అటు గణపతిదేవునికి, సోమలదేవికి సహకరిస్తూ శాస్త్రీయ వివాహతంతులలోనూ జాయచోడుడే. యువకులతో చెడుగుడు, యువతులతో పాత్ర గొండ్లి, గుర్రం భంజలి.. అందరినీ కలిపి బిళ్లంగోడు.. అలాగే యువతీ యువకులకు లాస్యనాట్యం, దండరాసకం నేర్పించి, ఆడించి, ఆడి, నాట్యం చేసి నవ్వించి కవ్వించి పెళ్లి వేడుకలను మరపురాని మధుర సంఘటనగా లిఖించాడు. అప్పగింతల వేళ రాజ ప్రాసాదమంతా ఉద్వేగపు కన్నీటిలో తడిసి ముద్దయ్యింది. సహజంగా స్త్రీలందరూ తీవ్రంగా దుఃఖిస్తున్నారు కానీ కాస్త ఎక్కువగా ఏడ్చింది మాత్రం నారాంబతోపాటు రుద్రమదేవుడు! వెక్కివెక్కి ఏడ్చిన ఏకైక మగాడు!! కానీ, మరి కొన్నిరోజులలో ఓ వార్త రాజధానిలో పుట్టి పెద్దలను భయవిహ్వలులను చేసింది. గణపతిదేవుని పెద్ద కుమారుడు.. యువరాజు రుద్రమదేవుడు ఆడమగ కానీ నపుంసకుడు!!

# ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటున్నారా.. ఈ సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు

మనిషి ఆరోగ్యానికి ప్రొటీన్ ఎంతో మేలు చేస్తుంది. కానీ, మోతాదు మించితే రక్తంలో కలిసే ప్రొటీన్ విషంగా మారుతుంది. అందుకే మనిషి బరువును బట్టి అవసరమైన ప్రొటీన్ ను లెక్కగట్టి తీసుకోవాలంటున్నారు నిపుణులు. కిలో శరీరబరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ మాత్రమే అవసరం. కాబట్టి మీ బరువును బట్టి మీకెంత ప్రొటీన్ అవసరమో లెక్క వేసుకోవచ్చు. బరువు తగ్గేందుకు, కండరాల నిర్మాణానికి, కణాల రిపేర్ చేయడానికి ప్రొటీన్ చాలా అవసరం. అయితే ప్రొటీన్ అధికంగా ఆహారాన్ని అపరిమితంగా తింటే మాత్రం ఆరోగ్య సమస్యలు వస్తాయి.



### దాహం పెరుగుతుంది

శరీరంలో ప్రొటీన్ ఎక్కువైతే శరీరం నీరసించి పోతుంది. తీవ్రమైన దాహం కలుగుతుంది. ఎందుకంటే.. అధిక ప్రొటీన్ వల్ల శరీరానికి ఎక్కువ నీరు కావాల్సి వస్తుంది. దాని వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీనికి కారణం ప్రొటీన్లో ఉండే నత్రజని. ఇది అధికంగా రక్తంలో చేరడం వల్ల ఇలాంటి మార్పులు కలుగుతాయి. దీని వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. వ్యర్థాలను బయటకు పంపేందుకు అధికంగా కష్టపడాల్సి వస్తుంది. ఎంత నీరు తాగిన శరీరానికి సరిపోదు. దీనివల్ల శరీరం బలహీనంగా మారిపోతుంది. తలనొప్పి ఎక్కువైపోతుంది. బరువు తగ్గి సన్నగా మారిపోతారు.

### నోటి దుర్వాసన దీని లక్షణమే..

చాలా మంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. ఇందుకు ఆహారంలో అధిక ప్రొటీన్ కూడా కారణమేనంటున్నారు. ప్రొటీన్లో ఉండే రెండు ఆమ్లాల తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఇందుకోసం కూడా అధికంగా నీళ్లు తాగాల్సి వస్తుంది.

### మలబద్ధకం

ప్రొటీన్ శరీరంలో అధికమైతే మలబద్ధకం సమస్య కూడా ఎక్కువవుతుంది. కార్బోహైడ్రేట్లు తగ్గి, ప్రొటీన్ పెరిగితే మాత్రం ఈ సమస్య మరీ తీవ్రంగా మారుతుంది. ప్రొటీన్ ఉండే ఆహారం అధికంగా తిన్నామనిపిస్తే, కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని అధికంగా తినాలి.

### ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలు...

కొన్ని ఆహారాల్లో ప్రొటీన్ అధికంగా దొరుకుతుంది. మటన్, చికెన్, గుడ్లు , చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, నట్స్ (బాదం, జీడిపప్పు,వాల్నట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సన్ ఫ్లవర్ గింజలు, టోఫు, అన్ని రకాల బీన్స్, శెనగలు... వీటన్నింటిలో ప్రొటీన్ ఉంటుంది.

### ఒంటి నొప్పులు..

ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు శరీరంలో వేడిని కలిగిస్తాయి. ఉదాహరణకు చికెన్, గుడ్లు, రొయ్యలు వంటివి. వీటిని మోతాదుకు మించి తీస్కుంటే ఒంటి నొప్పులు వేధిస్తాయి.

# ప్రేమంటే ఏమిటంటే



'జనవరి జయం జయం.. ఫిబ్రవరి పెండ్లికి పిలుపు' అని చిన్నప్పటి గేయం. వాలంటైన్ పుణ్యమా అని ఫిబ్రవరి అంతా ప్రేమికుల మాసంగా మారిపోయింది. ఈ నెల కోసం యువత ఏడాదంతా ఎదురు చూస్తూ ఉంటుంది. ప్రేమను వ్యక్తం చేయడానికి, ప్రేమించిన వారితో సమయం గడపడానికి వాలెంటైన్ డేని చాలామంది ఓ ప్రత్యేకమైన సందర్భంగా భావిస్తారు. గిఫ్టులు, టూర్లు ప్లాన్ చేస్తారు. ఫిబ్రవరి 14వ తేదీ ఒక్కరోజులో ప్రపంచవ్యాప్తంగా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. గులాబీలు, చాక్లెట్లు, ఖరీదైన బహుమతుల కొనుగోళ్లతో అన్ని షాపులు బిజీ బిజీ. మనిషిని ఇంతలా వశపరచుకుంటున్న ఈ ప్రేమ ఎక్కడ మొదలవుతుంది? ఎన్ని రకాలుగా ఉంటుందో.. తెలుసుకుందాం.పరీక్షలఅప్పుడెప్పుడో గజినీ సినిమాలో సూర్య, అసిన్ 'హృదయం ఎక్కడున్నది.. హృదయం ఎక్కడున్నది..' అంటూ ప్రేమ గీతం పాడుకుంటే అందరూ ఫిదా అయ్యారు. ప్రేమ మనిషిలో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ఒక్కరూ ప్రయత్నించలేదు. సైకాలజిస్టులు మాత్రం ఈ అంశంపైన దృష్టి సారించారు. న్యూయార్క్లోని ఆల్బర్ట్ ఐన్స్టీన్ మెడికల్ కాలేజ్కి చెందిన బినాక అస్పిడో రొమాంటిక్ లవ్పై పరిశోధనలో భాగంగా ప్రేమ మెదడులో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. ప్రేమలో ఉన్నవారికి ప్రేయసి లేదా ప్రియురాలు ఫొటో చూపించినప్పుడు మెదడులోని వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా (వీటీఏ), న్యూక్లియస్ అకమ్బన్స్, వెంట్రల్ పల్లిడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు ఉత్తేజితమయ్యాయని ఎఫ్.మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ ద్వారా తెలుసుకున్నారు.

### తొలి రోజుల్లో..

వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా రివార్డ్ సిస్టంలో కీలకమైన ప్రాంతం. నూతన ప్రేమికుల్లో ఈ ప్రాంతం బాగా ఉత్తేజితమవుతుందని పరిశోధనలో తేలింది. వెంట్రల్ పల్లీడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు 20 ఏళ్ల తర్వాత కూడా ఒకరి పట్ల ఒకరికి ప్రేమ ఉండటానికి కారణమని తెలుస్తుంది. వెంట్రల్ పల్లీడియం అటాచ్మెంట్ హార్మోన్లను విడుదల చేసి బంధం నిలబడేలా చేస్తుంది. దీర్ఘకాలిక ప్రేమికుల్లో రఫే న్యూక్లియస్ సెరటోనిన్ హార్మోన్ రిలీజ్ చేసి బంధంలో కుదురుకునేటట్టుగా చేస్తుంది. మనుషుల్లో ప్రేమ భావన పెంపొందడంలో మెదడులోని రివార్డ్ సిస్టం కీలక పాత్ర పోషిస్తుందని న్యూరోసైన్స్ చెబుతుంది. మెదడులోని హిప్పో క్యాంపస్, మీడియల్ ఇన్సుల, యాంటీరియర్ సింగ్లేట్ భాగాలు రివార్డ్ సిస్టంలో ప్రధాన పాత్ర పోషించి ప్రేమ అనే భావన వృద్ధి చెందేలా చేస్తాయని పరిశోధనలో తేలింది.

### కెమికల్ గడబిడ ..

ప్రేమ అనే ఫీలింగ్ కలిగినప్పుడు మెదడులో ఏం జరుగుతుందనే దానిపై హార్వర్డ్ మెడికల్ కళాశాల శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. మెదడులో విడుదలయ్యే కొన్ని రసాయనాల ఫలితమే ప్రేమ అని తేల్చి చెప్పారు. ప్రియురాలితో చూపు కలవగానే మెదడులో ఫినెల్ తలామిన్ అనే రసాయనం విడుదలవుతుంది. అరచేతుల్లో చెమట పట్టడం.. మోకాళ్లు వణకడం ఈ హార్మోన్ ప్రభావమే. ఈ లవ్ మాలిక్యూల్ కొద్ది మోతాదులో చాక్లెట్లా ఉంటుంది. అందుకనే వాలంటైన్ రోజు చాక్లెట్ల అమ్మకాలు ఊపందుకుంటాయి. ఒక మనిషిపై వ్యామోహం కలగడానికి మెదడు విడుదల చేసే అడ్రినలిన్, డోపమైన్, నారెఫినెఫ్రిన్ హార్మోన్లే కారణం. నచ్చినవారి చూడగానే శరీరంలో ఈ హార్మోన్లు విడుదలై అనేక స్పందనలు కలిగిస్తాయి. అందుకే ప్రేమికులు గంటల కొద్దీ కబుర్లు చెప్పుకొంటారు. ప్రపంచాన్ని మర్చిపోతారు. ఈ దశలో వీరిలో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. దీని ప్రభావంతో ఒకరిని ఒకరు టచ్ చేయాలని, హగ్ చేసుకోవాలని అనిపిస్తుంది. ఈ హార్మోన్ల ప్రభావం 3 నెలల నుంచి 18 నెలల వరకూ ఉంటుంది. ఆ తర్వాత కూడా ప్రేమ ప్రయాణం దీర్ఘ కాలం కొనసాగితే వాసోప్రెసిన్ అనే హార్మోన్ విడుదల అవుతుంది. ఇది ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటానికి దోహదపడుతుంది.

### ఏడు రంగుల వాన

నేటి యువత ప్రేమ అని అనుకుంటున్నది ప్రేమ కాదు. కేవలం వ్యామోహం మాత్రమే. నిజమైన ప్రేమ అంటే ఏమిటో సైకాలజిస్ట్ స్టర్న్ బెర్గ్ తన త్రిముఖ ప్రేమ సిద్ధాంతంలో వివరించారు. ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉన్నట్టే ప్రేమకు మౌలికాంశాలు అయిన సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధతల కలయికలతో ఏడు రకాల ప్రేమలు పుడతాయని ఆయన వివరించారు. లైకింగ్, ఇన్ ఫ్యాట్, లవ్, ఎంప్టీ లవ్, రొమాంటిక్ లవ్, కంపానియట్ లవ్, ఫటస్ లవ్, కంజుమేటివ్ లవ్ అని ఏడు రకాల ప్రేమలు ఉంటాయని వివరించారు. వీటన్నిటిలోనూ కంజుమెట్ లవ్ అనేది అతి ముఖ్యమైనది. నేటి యువత రొమాంటిక్ లవ్ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. అది పరిపూర్ణమైన ప్రేమ కాదు. సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధత కలగలిసిన ప్రేమే నిజమైనది, శాశ్వతమైనది. దాన్ని సాధించడం ఎంత కష్టమో, నిలుపుకోవడం కూడా అంతే కష్టం. ప్రేమ స్వరూపాన్ని, పరిపూర్ణత్వాన్ని అర్థం చేసుకున్న వారికి అది ఒక ఎమోషన్లా కాకుండా, మోటివేషన్లా పనిచేస్తుంది. ప్రేమ సఫలమైనా, విఫలమైనా జీవితంలో ముందుకు తీసుకువెళ్తుంది.

రమాయణం

# అమ్మగార్లు.. అయ్యగార్లు

మొదట్లో మా ఇంట్లో వంటకు అయ్యగారు ఉండేవారు. అయితే, మేము మిడిల్ స్కూల్కు వచ్చేసరికి అమ్మే వంట చేసేది. ఏరోజూ ఏడెనిమిది మందికి తక్కువ కాకుండా తను వండాల్సి ఉండేది. అయినా.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వంటల కోసం అయ్యగార్లు, అమ్మగార్లూ వచ్చేవారు. 'ఆడ ఇక మా నాన్న తన అమ్మమ్మకూ, తాతయ్యకూ దత్తపుత్రుడు కనుక వాళ్లిద్దరికీ తద్దినాలు పెట్టేవాడు. అది చాలా ఖర్చు, శ్రమతో కూడిందైనా, నాన్న తన ఎనభై మూడో ఏట చనిపోయేదాకా.. సుమారు తన పద్నాలుగో ఏట నుంచీ.. అంటే డబ్బై ఏళ్లపాటు ఎంతో శ్రద్ధగా ఆబ్దికాలు పెట్టేవాడు. "ఎందుకు నానా ఈ తద్దినం పెట్టడం?!" అని ఓసారి అడిగాను. దానికి నాన్న ఎంతో ఓపిగ్గా.. "మనం రోజూ అన్నం తింటం గద! మరి పై లోకానికి పోయినోళ్లకు ఎవరు పెడతరు?! మనకు ఒక సంవత్సరం అయితె వాండ్లకు ఒకరోజు అన్నట్టు. అందుకోసం వాండ్లకు ఏడాదికొక్కసారి పిండాలు పెట్టాలె. దాన్ని కాకులకో, పక్షులకో పెడుతం. వాండ్లు పక్షుల రూపంల ఒచ్చి తినిపోతరని, అట్ల వాండ్ల దీవెనలు ఉంటయని పెద్దవాండ్ల నమ్మకం!"




అని చెప్పాడు. అట్లాగే ఇంకోమాట కూడా చెప్పాడు.. "పెద్దవాండ్ల విశ్వాసం కోసం అది చెయ్యాలె. ఆ పేరుతోటి ఆరోజు ఒక పదిమంది ఆకలితోటి ఉన్నవాండ్లకు భోజనం పెడితే బాగుంటదని నాకనిపిస్తది".. ఆ మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. వారం ముందే ఓ జీతగాడిని వెంటపెట్టుకుని వెళ్లి కిరాణా సామాను తెచ్చేవాడు నాన్న. అప్పుడే కాదు.. నాన్న ఎప్పుడు ఇంట్లోకి సామాను తెచ్చినా నాకూ, అక్కకూ చెరో బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చేవాడు. మేము వాటికోసమే ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవాళ్లం. అదే మాకు చాలా గొప్ప ఔట్ సైడ్ ఫుడ్. అదికూడా తరచుగా ఉండేది కాదు. ఏదైనా ఇంట్లో చేసింది తినడమే! తద్దినం రోజు ఏడింటికల్లా మా పక్కఊరు చాగల్లు నుంచి సింహయ్యగారు, ఆయన కొడుకు కేశవయ్యగారు వచ్చేవారు. ఆరోజు వీలైనంత వరకూ నేను బడి ఎగ్గొట్టడం తప్పనిసరి అని వేరే చెప్పక్కర్లేదుగా! వాళ్లు వస్తూనే మడిపంచెలు కట్టుకుని వంటింట్లో దూరేవారు. అమ్మకు ఒక్క వంట తప్పేది కానీ, మిగతా అన్ని పనులూ పెరిగేవి. ఓ పది రకాల వంటకాల కోసం బోలెడు కూరగాయలు కోసి, మిగతా వంట సామానంతా సిద్ధం చేసి ఉంచేది. వాళ్లు పిలిస్తే చాలు.. "ఏం గావాలె అయ్యగారూ!" అంటూ సిద్ధంగా ఉండేది. దగ్గరి మూడు కుటుంబాల బంధువులు భోజనాలకు వచ్చేవారు. ఇంకా పదిమంది దాకా పనివాళ్లకు, ఆరోజున ఎందరొస్తే అందరు బిచ్చగాళ్లకు భోజనాలు పెట్టడం అమ్మవంతే అయ్యేది. మేము కాస్త పెద్దయిం తరువాత వడ్డనలు చేసేవాళ్లం. అప్పుడు గ్రైండర్లు, మిక్సర్లు లేవు గనుక.. అయ్యగార్లు పెద్దరోటి ముందు కూచుని పప్పు రుబ్బేవారు. వాళ్లు చేసే గారెలు భలే రుచిగా ఉండేవి. మమ్మల్ని వంట చేసేటప్పుడు ఆ దరిదాపులక్కూడా రానిచ్చేవారు కాదు. మాకేమో మగవాళ్లు ఎలా వండుతారో చూద్దామని కుతూహలం. "ఇటు దిక్కు రావొద్దు.. మడి!" అనేవారు. ఇంకొక బ్యాచ్ బ్రాహ్మలు వచ్చి ఏవో మంత్రాలు చదివి నాన్నచేత తద్దినం పెట్టించేవారు. తరువాత అందరం వరుసగా కింద చిన్న చాపల మీద కూచొని.. ముందు విస్తర్లు పరుచుకుని ఉంటే, వాళ్లే వడ్డన చేసేవారు. సింహయ్య గారు అప్పటికే చాలా పెద్దాయన. ఆయనకు వంగడం వచ్చేది కాదు. అన్నిటినీ నిలబడే అంతెత్తునుంచి తపుక్కున విస్తట్లో వేసేవాడు. అయినా మేము భయంతో ఏమీ అనేవాళ్లం కాదు. ఆ తరువాత చాలా ఏళ్లపాటు కేశవయ్యగారు కూడా వచ్చేవాడు. నాన్న చనిపోయాక ఇక మా పుట్టింట్లో తద్దినాలు పెట్టడం ఆగిపోయింది. కొన్నాళ్లకు కేశవయ్యగారు మంచాన పడ్డాడని తెలిసి వెళ్లి చూసొచ్చాను. ఆయన పోయినా ఇప్పటికీ ఆ కుటుంబంతో టచ్లోనే ఉన్నాం. మా చిన్నప్పుడు కూనూరు నుంచి లక్ష్మయ్యగారు, వాళ్లన్నయ్య మత్స్యయ్యగారు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. "గీ మత్స్యయ్య ఏం పేరు? గీయిన మనిషే గద.. చేప పేరు పెట్టుకున్నడేంది?!" అని అమ్మను అడిగాను. "నీకు కోతి మాటలు బాగ ఎక్కువయినయ్! శ్రీ మహావిష్ణువు దశావతారాలల్ల మొదటిది ఏంది?!" అన్నది అమ్మ. నాకు ఠక్కున గుర్తొచ్చింది. "తిరుపతి, యాదగిరి, సింహాచలం.. అని దేవుని గుళ్లుండే ఊరి పేర్లు పెట్టుకున్నట్టే.. మత్స్యగిరి, వరాహగిరి, కూర్మనాథం అని కూడా పెట్టుకుంటరు" అన్నది అమ్మ. అప్పుడర్థమైంది. ఇంతకూ ఈ మత్స్యయ్యగారి గురించి చెప్పొచ్చేదేంటంటే.. ఈయన ఎప్పుడూ మా అక్కాచెల్లెళ్లిద్దరి మధ్యలో ఏదోఒక గొడవో, పోటీనో పెట్టి తమాషా చూద్దామనుకునేవాడు. మేమేం తక్కువా?! ఆదర్శ అక్కాచెల్లెళ్లం మరి! మాకు పెద్దగా కొట్లాటలే వచ్చేవి కావు. ఆయన మా పుట్టినరోజులు గుర్తు పెట్టుకుని ఒకరోజు ముందుగానే వచ్చేవాడు. పుట్టినరోజంటే పెద్దగా కేక్ కట్చేయడం, స్నేహితుల్ని పిలవడం, సెలెబ్రేట్ చేయడం లాంటివి మాకు తెలియదు. ఆరోజు తలంటు పోసుకోవడం, ఉన్నంతలో కొత్త బట్టలు వేసుకోవడం చేసేవాళ్లం. అమ్మ ఏదైనా స్వీట్ చేసేది. ఈ మత్స్యయ్యగారు రాగానే.. "పోయినేడు మీ చెల్లె పుట్టినరోజుకు లడ్డూలు చేయించింది అమ్మ. మరి నీ పుట్టిన్రోజుకు ఏం చెయ్యాలె చెప్పు?! మీ అమ్మను అడుగు" అంటూ అక్కను రెచ్చగొట్టేవాడు. ఇక అక్క లడ్డూలు చేయించమని అమ్మ వెంటపడేది. ఆ తరువాత వచ్చే నా పుట్టినరోజు కూడా అంతే! "మీ అక్క పుట్టినరోజుకు లడ్డూలు చేసిన్రు. నీకు గూడ గవ్వే అయితె ఏం బావుంటది?! మంచిగ మైసూర్ పాక్ చేయించుకో.. అమ్మ తోటి చెప్పుపో!" అనేవాడు. "ఏం జెయ్యాల్నో అమ్మకు తెల్సు" అనేదాన్ని నేను. ఈయన కథ ఇలా ఉంటే.. అప్పుడప్పుడూ మా ఇంటికి కూనూరు నుంచి అండమ్మగారూ, లక్ష్మయ్యగారూ వచ్చేవారు. వాళ్ల ముచ్చట్ల గురించి వచ్చేవారం చెప్పుకొందాం!

## ఒక ఉద్యోగి వారంలో ఎన్ని గంటలు పనిచేయగలడు

# నిజంగా 90 గంటలు వర్క్ చేస్తే బతుకుతాడా?





ఓ జాతీయ బ్యాంక్‌లో ఉద్యోగం వస్తే ఎంత బాగుంటుంది. పైగా అందులో వెంటవెంటనే పదోన్నతులు వచ్చేస్తే విన్నవాళ్లకి ఈర్ష్య కలిగేంత అదృష్టంగా తోస్తుంది. కానీ పని ఒత్తిడి వల్ల అదే బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకుంటే? ఓ యాభై ఏళ్ల క్రితం వరకట్న హత్యల గురించి వార్తలు వినిపిస్తే, ఇప్పుడు పని ఒత్తిడితో ఇలాంటి మరణాల వార్తలు ఎక్కువవుతున్నాయి. సమాజంలో అంతా సవ్యంగా ఉందని ఎలా అనుకోగలం? చదువుతోనో, మహిళలకు ఉద్యోగ స్వేచ్ఛతోనో మనలో పరిపక్వత వచ్చేసిందని ఎలా సంబరపడగలం? అందుకే మరోసారి వృత్తిగత-వ్యక్తిగత జీవితాల మధ్య సమన్వయం గురించి మాట్లాడుకోవాల్సిందే! లేకపోతే సంస్థలు, వ్యాపారవేత్తల విజయం కోసం పాటుపడే బడుగు జీవులకు ఆ లాభాల్లో వాటా ఎలాగూ దక్కదు సరికదా%ౌ% సాయంకాలపు షికార్లు, పిల్లల కబుర్లు, ఇష్టమైన పాటలు, అనుబంధాలు, ఆరోగ్యాలూ అన్నీ చేజారిపోతాయి. నష్టాల పేరుతోనో, వ్యవస్థీకరణ అంటూనో అదే సంస్థ చేయి విదిలించిన రోజు తన భవిష్యత్ గడ్డివాములా చిటికెలో కాలిపోవడం కనిపిస్తుంది. 'మీతో ఆదివారాలు కూడా పనిచేయించుకునే అవకాశం లేకపోవడం దురదృష్టం. అయినా ఇంటికి వెళ్లి ఏం చేస్తారు? ఎంతసేపని పెళ్లాం మొహం చూస్తూ కూర్చుంటారు? నేనైతే వారానికి 90 గంటలు పనిచేస్తాను' దేశంలోనే అతిపెద్ద నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ కంపెనీ చైర్మన్ అన్నమాటలివి. 'మన సంస్థను తప్ప నా కుటుంబాన్ని పట్టించుకోను. మీరు కూడా పట్టించుకోవడానికి వీల్లేదు. మీ కుటుంబం ఏమైపోయినా నాకు అనవసరం!' ఓ జూమ్ మీటింగ్‌లో ఉన్నతాధికారి ఇచ్చిన తాఖీదు ఇది. పైకి చెప్పకపోవచ్చు, చెప్పినా అవి బయటికి రాకపోవచ్చు. కానీ, చాలా సందర్భాల్లో ఇలాంటి అభిప్రాయాలే యువతరంతో పనిచేయిస్తున్నాయి. అనే సంస్థ 21-30 ఏళ్ల వయస్కుల్లో ఒత్తిడిని నమోదు చేసే ప్రయత్నం చేసింది. ఇందుకోసం అయిదువేల మందిని ప్రశ్నించగా వారిలో 64 శాతం మంది ఉద్యోగంలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని చెప్పుకొన్నారు. విచారించదగ్గ విషయం ఏమిటంటే మగవారితో పోలిస్తే, మహిళలు పని వాతావరణంలో మరింత ఒత్తిడికి లోనుకావడం. ఆఫీసుకు వెళ్లినా కూడా ఇల్లు, పిల్లల బాధ్యత కూడా తనదే అనే తీరు ఇందుకు కారణం కావచ్చు. వ్యక్తిగత జీవితాన్ని మాయం చేసేలా ఈ సమస్య ఎందుకు వస్తున్నది? దాని పర్యవసానాలు, పరిష్కారాలు ఓసారి తెలుసుకోవాల్సిందే!

### సమస్య ఇలా!

ఒకచోట తన పాత్ర, బాధ్యత, ప్రవర్తన%ౌ% మరో వ్యవస్థను ప్రభావితం చేస్తున్నదంటే కచ్చితంగా వృత్తి-కుటుంబాల మధ్య సమన్వయం లోపించినట్టే. కానీ, అసలు సమస్య ఎందుకు వస్తున్నదీ అంటే కొన్ని స్పష్టమైన కారణాలు కనిపిస్తాయి. ఏ పనికి ఎంత సమయం ఇవ్వవచ్చు అనే విశ్లేషణ సంస్థల్లో లేకపోవడం. పై నుంచి వస్తున్న పనిని వచ్చినట్టుగా కొంతమంది ఉద్యోగులతోనే పూర్తి చేయించే ప్రయత్నం. ఉద్యోగిని ఖాళీగా ఉంచకూడదు అనే దృక్పథం. పనిభారం ఎక్కువైనప్పుడు అది ఎంతైనా తట్టుకోవాల్సిందే అనే ఆలోచన. ముందు యంత్రాలు, తర్వాత కంప్యూటర్, తర్వాత కృత్రిమ మేధ ఒక్కో తరంలో ఒక్కో సాంకేతికత పలకరిస్తున్నది. అది వెల్లువలా ముంచెత్తినప్పుడల్లా ఉద్యోగుల మదింపు ఉంటున్నది. వీటికి తోడు కొవిడ్, ఆర్థిక మాంద్యం, యుద్ధం లాంటి సందర్భాల్లోనూ ఉపాధికి కోత ఉంటున్నది. ఈ అనిశ్చితిలో ఉద్యోగాన్ని స్థిరంగా ఉంచుకునేందుకు మరింత శ్రమిస్తున్నారు. కొవిడ్ ముప్పు ఎప్పుడో తొలగిపోయింది. కానీ, అది అలవాటు చేసిన వర్క్ ఫ్రం హోమ్ మాత్రం అలాగే ఉండిపోయింది. పేరుకే ఇంట్లోంచి పని. కానీ అన్నివేళలా అందుబాటులో ఉండాల్సిందే. ఆఖరికి కంపెనీలు తెరుచుకున్నా సరే ఇంటికి వెళ్లాక కూడా పనిచేసే సౌకర్యాన్ని యజమానులు వీలైనంత మేరకు వినియోగించుకుంటున్నారు. ఒకప్పుడు కార్మిక సంఘాలు ఉండేవి. ఉద్యోగుల తరఫున మాట్లాడేవి. సంస్థలో కూడా ఉద్యోగుల మధ్య స్పష్టమైన పని విభజన ఉండేది.

ఇప్పుడు ఈ రెండు కొరవడటంతో ఎవరితో ఏ పనైనా చేయించవచ్చు, అడిగితే ఊరుకునేది లేదు అనే పరిస్థితి కనిపిస్తున్నది. ఎవరు ఎక్కువ పనిచేస్తే వాళ్లే గొప్ప, వ్యక్తిగత జీవితాన్ని ఎంతలా త్యాగం చేస్తే అంత మంచి ఉద్యోగి, ఆఫీసు పూర్తయినా ఆదివారాలైనా అందుబాటులో ఉండేవాడిదే నిబద్ధత అనే తరహా భావనలు పెరిగిపోవడం. సమయానికి వచ్చి, సమయానికి వెళ్లిపోవడాన్ని బద్ధకంగా చూసే దృక్పథం. రోజుకు పది గంటలపాటు అజమాయిషీ చేయడం, పది గంటలపాటు శ్రమించడం రెండూ ఒకటే అనే అపోహలో ఉండే యజమానులు తాము పనిచేస్తున్నాం కాబట్టి ఉద్యోగులు కూడా పనిచేయాలని కోరుకోవడం. ఎంతవరకు పనిచేయాలి, చేయడం కుదరదని ఎప్పుడు చెప్పాలి, కుటుంబాన్ని తేలికగా తీసుకోకుండా వారికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలి, ఇంట్లో సమయం గడపడం అంటే కాలక్షేపం కాదు కలిసి ఉండటం లాంటి ఎన్నో అంశాల్లో ఉద్యోగులలో అస్పష్టత, అయోమయం.

### నారాయణ మంత్రం

కొన్ని దశాబ్దాల నుంచి, మరీ ముఖ్యంగా ప్రపంచీకరణ నేపథ్యంలో ఇంటికీ, ఆఫీసుకీ మధ్య సరిహద్దులు చెరిగిపోయిన పరిస్థితుల నుంచీ వర్క్-లైఫ్ బ్యాలెన్స్ గురించి చర్చలు జరుగుతూనే ఉన్నాయి. పనిగంటల ప్రస్తావనా మోగుతున్నది. కానీ, గత ఏడాది ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు నారాయణమూర్తి ఈ పనిగంటల గురించి కొన్ని కఠినమైన అభిప్రాయాలు చెప్పినప్పటి నుంచి వేడి రాజుకుంది. ఓ పాడ్‌కాస్టులో మాట్లాడుతూ మూర్తి 'పేదరికాన్ని తప్పించుకోవాలి అంటే కష్టపడి పనిచేయాల్సిందే అని మా తల్లిదండ్రులు నేర్పారు. ఆ మాటను అనుసరిస్తూ నేను 70 గంటల పనివారాన్ని సూచిస్తాను. ఎన్నో ఏళ్లుగా నేను వారానికి 85-90 గంటలు పనిచేస్తూనే వచ్చాను. పొద్దున 6.20 కల్లా ఆఫీసుకు వెళ్లి, రాత్రి 8:30 తర్వాతే బయటికి వచ్చేవాడిని' అన్నారు. ఈ మాటలు తీవ్రమైన చర్చకు, ట్రోలింగ్‌కి దారితీశాయి. తన కెరీర్‌ను నిర్మించుకునే వ్యక్తికీ, ఇతరుల కోసం చాకిరీ చేసే వ్యక్తికీ మధ్య పనిలో ఉండే ఉత్సాహాన్ని, ఆ పని అందించే ఫలితాలను ఈ సూచన పట్టించుకోలేదన్నది అన్నిటికంటే ముఖ్యమైన విమర్శ. సంస్థల్లో తెలియకుండా పెరుగుతున్న పని ఒత్తిడికీ, యాజమాన్యాల అత్యాశకీ, కరిగిపోతున్న కుటుంబ సమయానికీ ఈ మాటలు ప్రతీక అని చాలామంది భావించారు. కానీ నారాయణమూర్తి మాత్రం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. తన మాటలకు ఎంతోమంది నుంచి అభినందనలు వెల్లువెత్తాయని మురిసిపోయారు. భర్తకు అండగా నిలిచే సుధామూర్తి ఈ వ్యాఖ్యల విషయంలోనూ భర్తను బలపరిచారు. వారానికి 70 గంటలు పనిచేసే అలవాటు తమ కుటుంబం అంతా ఉందని చెప్పారు. కానీ తమ వ్యాఖ్యల పట్ల మధ్యతరగతి కుటుంబాల్లో, సాధారణ ఉద్యోగులలో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని గ్రహించారో అప్పుడు మూర్తి స్వరం మారింది. అది తన వ్యక్తిగత అభిప్రాయం అనీ, ఎన్ని గంటలు పనిచేయాలీ అన్నది ఒకరి పరిస్థితులు, ఇష్టాయిష్టాలను బట్టి ఉంటాయని వాటిని బలవంతంగా ఆపాదించలేమని చెప్పుకొచ్చారు.

### స్పష్టమైన సిద్ధాంతాలు!

పారిశ్రామిక విప్లవం మొదలయ్యాక ఎంత త్వరగా, ఎంత ఎక్కువసేపు పనిచేస్తే అంత వేతనం అన్న తీరు మొదలైంది. 'ఒక మనిషికి ఓ పని అప్పచెప్పి రోజంతా చెయ్యమన్నా చేస్తాడు, పావుగంటలో చేయమన్నా చేస్తాడు. కాబట్టి వీలైనంత తక్కువ సమయంలోనే చేయించుకునే ప్రయత్నం చేయాలి' అనే నమ్మకం బలపడింది. దాంతో పనిగంటలు పెరిగిపోయాయి. వాటిని నియంత్రించేందుకు కార్మిక చట్టాలు వచ్చినా కూడా, వాటి ప్రభావం స్వల్పం. పైగా ఇంటర్నెట్, వర్క్ ఫ్రం హోం లాంటి పరిస్థితుల్లో ఏ పని ఎక్కడి నుంచైనా చేయించుకునే సౌలభ్యం వచ్చింది. ఆఫీసు కాస్తా నేరుగా పడకగదిలోకి దూరిపోయింది. దాంతో వృత్తి-కుటుంబాల మధ్య సమన్వయం గురించి రకరకాల సిద్ధాంతాలు మొదలయ్యాయి. వాటిలో కొన్ని బోర్డర్ థియరీ: కుటుంబం, ఆఫీసు, స్నేహితులు, చుట్టాలు మనిషి ఇలా వేర్వేరు సామాజిక వ్యవస్థలలో ఉంటాడు. వీటిమధ్య కదులుతుంటాడు. వీటిలో ఏ ఒక్క వ్యవస్థ తనను కట్టడి చేసినా, ఇతర వ్యవస్థల్లోకి చొచ్చుకుపోయినా సమస్య తప్పదు. బౌండరీ థియరీ: బోర్డర్ థియరీ పరిమితుల గురించి మాట్లాడితే బౌండరీ థియరీ పాత్రల గురించి చెబుతుంది. ఓ తండ్రిగా, భర్తగా, ఉద్యోగిగా, యజమానిగా, మిత్రుడిగా, బంధువుగా, వినియోగదారుడిగా వేర్వేరు పాత్రలలో ఉండే మనిషి వాటిమధ్య అయోమయానికి గురైతే బంధాలు బీటలువారతాయి. ఉదా? ఉద్యోగిగా వచ్చిన చిరాకును భర్తగా చూపించడం. కాంపెన్సేషన్ థియరీ: ఒక వ్యవస్థలో తనకు సంతృప్తి కలగకపోతే మరో వ్యవస్థలో దానికి పరిహారం పొందే ప్రయత్నం చేస్తామనే సిద్ధాంతమే ఇది. ఇంట్లో సమస్యలు ఉంటే ఆఫీసులో మరింతగా కష్టపడటం, బాస్ సరిగ్గా లేకపోతే బార్‌లో సేదతీరడం ఈ కోవలోకే వస్తాయి. ఇన్‌స్ట్రుమెంటల్ థియరీ: ఒక వ్యవస్థలో సంతోషం కోసం మరో వ్యవస్థలో మరింత తీవ్రంగా పనిచేస్తామని సూచించే సిద్ధాంతం ఇది. ఉదాహరణకు కుటుంబంతో కలిసి సెలవులకు వెళ్లేందుకు కొన్నాళ్లు ఆఫీసులో పడీపడీ పనిచేయవచ్చు. జీతం పెంచుతారనే ఆశతో ఇంటిని పట్టించుకోకపోవచ్చు.ఇవే కాదు స్పిల్ ఓవర్, సెగ్మెంటేషన్, ఫోర్ బర్నర్, ఫెసిలిటేషన్ వ్యక్తిగత-వృత్తిగత సమన్వయాల గురించి చాలా సిద్ధాంతాలే ప్రచారంలో ఉన్నాయి. ఇవన్నీ చెప్పే మాట ఒక్కటే! కారణం ఏదైనా పని, కుటుంబం రెండిటి మధ్య ఉండే విభజన రేఖ చెరిగిపోతే సమస్యలు తప్పవు. కానీ అలా జరిగిందని తెలుసుకునేదెలా? అందుకు పర్యవసానాలేంటి?

### ప్రమాద సూచికలు!

ఉద్యోగపు ఒత్తిడితో ముందు పాడయ్యేది ఆరోగ్యం. రక్తపోటు పెరగడం, కుంగుబాటు, సంతానలేమి, కూర్చుని కూర్చుని మధుమేహం లాంటి సమస్యలు రావడంతో పాటు చిన్నపాటి వైరస్‌ను ఎదుర్కోలేనంతగా రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని తేలింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ పరిశోధనలో వారానికి 55 గంటలకు మించి పనిచేసేవారిలో గుండెపోటు వచ్చే అవకాశం 13 శాతం ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. గాలప్ అనే సంస్థ కనీసం 74 శాతం మంది ఉద్యోగులు ఏదో ఒక సమయంలో తట్టుకోలేని ఒత్తిడిని అనుభవిస్తున్నారనీ, ఓ 23 శాతం అయితే ఏకంగా హాస్పిటల్‌లో చేరుతున్నారని తేల్చింది. ఎక్కువ పనిచేయడం వల్ల ఎక్కువ ఉత్పాదకత పెరగడం అనేది భ్రమే అంటున్నారు. విరామం లేకుండా పనిచేయడం వల్ల 'బ్రెయిన్ ఫాగ్' లాంటి సమస్యలతో ఏకాగ్రత లోపిస్తుంది. నిస్సత్తువ, తలనొప్పి, అయోమయం లాంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఒకప్పుడు దశాబ్దాల తరబడి ఒకే సంస్థలో ఉద్యోగాలు చేసేవారు. కానీ, ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. దీనికి ముఖ్య కారణం ఒత్తిడి అని పేర్కొంటున్నారు. ఈ విషయమై 'క్రోనోస్' అనే సంస్థ తలపెట్టిన అభిప్రాయ సేకరణలో 46 శాతం మంది మానవవనరుల అధికారులు ఉద్యోగులు మానేయడానికి ఒత్తిడే ముఖ్య కారణంగా పేర్కొన్నారు. ఈ పరిస్థితి దీర్ఘకాలికంగా అటు యాజమాన్యానికీ, ఇటు ఉద్యోగులకు కూడా నష్టమే కలిగిస్తుంది. గాలప్ సంస్థ చేసిన మరో సర్వేలో కేవలం 21 శాతం మందే తాము చేస్తున్న పనిని ఇష్టపడుతున్నట్టుగా చెప్పారు. మూడోవంతు మంది మాత్రమే వృత్తితోపాటు వ్యక్తిగత జీవితాన్ని సమన్వయం చేసుకోగలుగుతున్నట్టు ఒప్పుకొన్నారు.చాలామంది ఎక్కువ పని ఒత్తిడితో జీవితమంటేనే విరక్తి చెందుతున్నారు. ఆర్థిక సమస్యలు ఎదురైనా సరే, ఎంత విలువైన ఉద్యోగాన్నయినా సరే తృణప్రాయంగా వదిలేస్తున్నారు. క్వైట్ క్విటింగ్, గ్రేట్ రెజిగ్నేషన్ లాంటి ట్రెండ్స్ ఇందుకు అద్దం పడుతున్నాయి. పనికి మారుపేరుగా నిలిచే జపాన్‌లాంటి దేశాల్లోనే ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తున్నదంటే పనితో జనం ఎంతగా విసిగిపోయారో అర్థం చేసుకోవచ్చు.

### పరిష్కారాలు ఉన్నాయి!

అనుమానం లేదు. కుటుంబం, ఉద్యోగాల మధ్య వైరుధ్యం స్పష్టంగానే ఉంది. కానీ ఇదేమీ పరిష్కారం లేని సమస్య కాదు. పెద్దల దగ్గర నుంచి వ్యక్తిత్వ వికాస నిపుణుల వరకూ చాలామంది చెబుతున్న సూచనల్లో కొన్ని ముఖ్యమైనవి ఇవీ! ఆఫీసు కూడా కుటుంబంలాంటిదే అని చెప్పడం తేలికే. కానీ ఉద్యోగి తన అసలు కుటుంబానికి కూడా కాస్త సమయం కేటాయించేలా సంస్థలే వెసులుబాటు కల్పించాలి. కచ్చితమైన పనివేళలు, నైపుణ్యానికి తగిన పని, శ్రమకు తగిన గుర్తింపు ఇవేవీ అసాధ్యం కాదు. అవసరం కూడా! సంస్థకు ఏం కావాలి, ఉద్యోగి ఏం చేయాలనుకుంటున్నాడు అనే అంశాల మధ్య సమన్వయం సాధిస్తే పని తేలికైనట్టే! మానవవనరుల విభాగం అంటే కేవలం ఉద్యోగులను నియమించే, తొలగించే, సదుపాయాలు కల్పించే వ్యవస్థగానే ఇప్పటికీ ఉంది. అది యజమానికి అనుగుణంగానే పనిచేస్తుందనే అపప్రథ బలపడుతూనే వస్తున్నది. ఉద్యోగులతో వ్యక్తిగతంగా మాట్లాడటం, వారి ఇబ్బందులను తెలుసుకోవడం లాంటి చర్యలు ఉండాలి. అవసరమైతే ఒక మానసిక నిపుణుడు కూడా అందుబాటులో ఉండాలి. సెలవులను వాడుకోవడం ఓ హక్కు. చేస్తున్న పనికి ప్రతిఫలం. కుటుంబంతో గడిపేందుకు, సేదతీరేందుకు అవకాశం. అందుకే చాలా సంస్థలు సెలవులను పూర్తిగా వాడుకోమంటూ ప్రోత్సహిస్తున్నాయి. షిఫ్ట్ డ్యూటీలలో పనిచేసేవారికి ఈ వర్క్-లైఫ్ సమన్వయం మరింత గడ్డుగా మారుతుంది. వీరికి అమలుచేయాలని సూచిస్తున్నారు. వారంలో నాలుగు రోజులు ఎక్కువ గంటలు పనిచేసి, మిగతా మూడు రోజులు సెలవు తీసుకోవడం ఈ విధానానికి ఓ ఉదాహరణ. ఇంట్లో మొబైల్ ఫోన్ల వాడకం శ్రుతిమించడం వల్ల అందులో ఉండే ఆఫీసు పనుల మీద దృష్టి మళ్లుతుందనీ, అలాకాక కాలక్షేపం కోసం ఫోన్ చూసినా కుటుంబంతో గడిపే సమయం మీద ప్రభావం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఇంటి పనిని పంచుకోవడం వల్ల ఆఫీసు ఒత్తిడిని మర్చిపోతారనీ, కుటుంబంతో బంధాన్ని పెంచుకుంటారనీ పరిశోధనలు చెబుతున్నాయి.

వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడం వల్ల ఉద్యోగ భద్రత పెరుగుతుంది. తక్కువ పనివేళలతో ఎక్కువ ప్రభావాన్ని చూపగలుగుతారు. నచ్చిన సంస్థను ఎంపిక చేసుకోగలుగుతారు. ఆఫీసు రాజకీయాలతో పనిలేకుండా రాణించగలుగుతారు. అలాంటివారి వృత్తి-వ్యక్తిగత జీవితాల మధ్య సమన్వయం ఎక్కువగా ఉన్నట్టు తేలింది.

ఇవి కొన్ని సూచనలు మాత్రమే! సమస్య ఉందీ అని గుర్తించడమే కీలకం. అది స్పష్టమయ్యాక అటు యాజమాన్యాలు, ఇటు ఉద్యోగులు ఏదో ఒక పరిష్కారం కోసం ప్రయత్నించినప్పుడు సవాలక్ష మార్గాలు కనిపిస్తాయి. ఇంట్లో వ్యక్తులు కూడా తమ మధ్యే తిరుగుతూ మథనపడుతున్న ఆ వ్యక్తి బాధను గుర్తించే ప్రయత్నం చేయాలి. 'ఏదో ఆఫీసు గొడవ అయి ఉంటుంది' అని సరిపెట్టుకోకుండా తన బాధను తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇంటికి వచ్చాక ఆఫీస్ మెయిల్స్ చూసుకోవడం, అవసరమైనప్పుడు వాటికి జవాబు ఇవ్వడం చాలా చిన్నవిషయంగా తోచవచ్చు. కానీ అలాంటి పనులు కూడా వ్యక్తిగత జీవితంలోకి చొరబాటే అంటున్నది వర్జీనియా టెక్ వెలువరించిన ఓ పరిశోధన పత్రం.

### సైన్స్ చెబుతున్న కబుర్లు

రోజూ కాసేపు వ్యాయామం చేయడం వల్ల మరింత ఆత్మవిశ్వాసంగా, చురుగ్గా పని చేయగలమనీ%ౌ% తద్వారా ఉద్యోగపు ప్రభావం వ్యక్తిగత జీవితం మీద ఉండదని ఓ 500 మంది మీద జరిగిన పరిశోధనలో తేలింది. వర్క్-లైఫ్ బ్యాలెన్స్ మనుషుల సమస్య మాత్రమే కాదట. పుట్టిన పిల్లల్నీ, వేటనీ చూసుకోవాల్సిన సింహాలుబీ పెద్ద గుంపు మధ్య ఉండే చీమలకు కూడా ఈ ఇబ్బంది ఉన్నదట. డెస్క్ పక్కన ఓ చిన్న మొక్క పెట్టుకోవడం లేదా పనిచేసేవారికి కనిపించేట్టుగా మొక్కలు ఉంచడం వల్ల పని ఒత్తిడి తగ్గి ఇంటికి దగ్గరగా ఉన్న భావన కలుగుతుందని జపాన్‌లోని హ్యొగో విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధన చెబుతున్నది. పని ఒత్తిడి ఎక్కువగా ఉండేవారు తమ పిల్లల పోషక అవసరాలను సరిగా తీర్చలేకపోతున్నారని 'టెంపుల్ యూనివర్సిటీ' పరిశోధన నిరూపించింది. 3,700 మంది తల్లిదండ్రులను పరిశీలించాక తేల్చిన విషయమిది.

### నాణ్యత ముఖ్యం

వారానికి 70 లేదా 90 గంటలు పనిచేయాలన్న మాట పెద్ద చర్చకే దారితీసింది. ఈ సందర్భంగా కొందరు వ్యాపారవేత్తలు చెప్పిన అభిప్రాయాలు కూడా ఆసక్తికరంగానే ఉన్నాయి.

1 ఎంతసేపు పని చేశాం అన్నది కాదు ఎంత నాణ్యంగా పనిచేశామన్నదే ముఖ్యం. అయినా ఇంట్లో గడపకుండా, స్నేహితులతో మాట్లాడకుండా, పుస్తకాలు చదవకుండా, ఆలోచించడానికే సమయం ఇవ్వకుండా మనం సరైన నిర్ణయాలను ఎలా తీసుకోగలం? (ఆనంద్ మహీంద్ర %-% మహీంద్ర గ్రూప్ చైర్మన్)

2 మన దేశంలో పని సంస్కృతి మారాలి. పై స్థాయిలో వ్యక్తులు కేవలం కబుర్లతోనే ఆగిపోకూడదు. ఆ మాటకు వస్తే ఎక్కువ గంటలు పనిచేయాలనే సిద్ధాంతం వారితోనే మొదలైతే బాగుంటుంది. (రాహుల్ బజాజ్ బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్)

3 నేను వారానికి వంద గంటలు పనిచేసిన రోజులు కూడా ఉన్నాయి. దానివల్ల నా ఆరోగ్యం దెబ్బతిన్నది. ఒత్తిడితో ఏడ్చేదాన్ని. కానీ ఎంత ఎక్కువ పనిచేస్తే అంత ఉత్పాదకత అన్న భ్రమలు తొలగిపోయాయి. ఎంత తెలివిగా, సులువుగా పనిచేస్తామో అంత ఉత్పాదకత వస్తుంది. (రాధిక గుప్త %-% ఎడల్‌వెస్ మ్యూచ్యువల్ ఫండ్ సీఈఓ)

4 అతిగా పనిచేయడం విజయానికి కాదు, అనారోగ్యానికి దారితీస్తుంది. వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యం ఇవ్వడం అనేది ఓ ఎంపిక కాదు అవసరం. నా దృష్టిలో తెలివిగా పనిచేయడానికీ బానిసలా పనిచేయడానికీ తేడా ఉంది. (హర్ష్ గోయెంకా %-% ఆర్‌పీజీ గ్రూప్ చైర్మన్) పని ఒత్తిడి ఆధునిక జీవితం కోసం చేసిన త్యాగమో, కష్టపడటం వల్ల ఏర్పడే దుష్ప్రభావమో కాదు. దాన్ని ఓ సామాజిక సమస్యగా అందరూ గుర్తించినప్పుడే వ్యక్తికీ, తను చేసే పనికీ, తను భాగస్వామి అయిన సమాజానికి విలువ, సార్థకత!

# అది ఎవరు నిద్రాదేవి




'పండుగ అని కూడా లేదు. ఎప్పుడూ నట్టింట్లో నిద్రపోవడమేనా?' మిట్ట మధ్యాహ్నం సోఫాలో పడుకున్న నిశితతో కోపంగా అన్నాడు మిథేశ్. 'నిద్రాదేవి రమ్మన్నప్పుడు రాదు. వచ్చినప్పుడే పడుకోవాలి' అని కసిరింది నిశిత. 'ఈ మధ్య నీ వ్యవహారం ఏమీ బాలేదు' కరుగ్గా అన్నాడు మిథేశ్. 'నేనేం చేశా?' విసుగ్గా అంది నిశిత. 'సాయంత్రం మీ అమ్మవాళ్ల ఇంటికి వెళ్లి.. అక్కడే దీనిపై మాట్లాడదాం' అంటూ రూమ్‌లోకి వెళ్లి డోర్ వేసుకొన్నాడు మిథేశ్. గంట గడిచింది మిథేశ్ గదిలోంచి వణుకుతూ బయటికి వచ్చిన వంట మనిషి రాము మెట్లు దిగుతూ.. 'అమ్మగారూ.. మన మిథేశ్ బాబును ఎవరో చంపేశారు' అంటూ కేకేశాడు. దీంతో మిగతా ఇద్దరు పనివాళ్లు పరుగెత్తుకొచ్చారు. రాము అరుపులకు వెంటనే నిద్ర మేల్కొన్న నిశిత.. గదిలోకి పరిగెత్తింది. రక్తపు మడుగులో మిథేశ్ పడి ఉన్నాడు. అది చూసి హతాశురాలైంది నిశిత. అరగంటలో క్రైమ్ స్పాట్‌కు రుద్ర అండ్ టీమ్ చేరుకున్నారు. ఏం జరిగిందంటూ అందర్నీ ప్రశ్నించడం మొదలుపెట్టారు. 'ఇంట్లో మొత్తం ఎంతమంది?' నిశితను ప్రశ్నించాడు రుద్ర. 'మిథేశ్, నేను ఇంకో ముగ్గురు పనివాళ్లు' సమాధానం ఇచ్చింది. 'ఇద్దరికి ముగ్గురు పనివాళ్లా?' ఆశ్చర్యపోయాడు హెడ్‌కానిస్టేబుల్ రామస్వామి. 'మా ఇల్లు చాలా పెద్దది సార్. ఇద్దరం ఉద్యోగులమే! ఇంటిని చక్కబెట్టేవాళ్లు, వంట చేసేవాళ్లు.. ఇలా ఉండాలిగా' బదులిచ్చింది నిశిత. 'ముందుగా హత్యను ఎవరు చూశారు?' అడిగాడు రుద్ర. రాము వైపు చేయి చూపించింది నిశిత. 'నీ పేరేంటి?' ప్రశ్నించాడు రుద్ర. 'రాము సార్!' అన్నాడు.. 'ఏం చేస్తావ్?' మళ్లీ ప్రశ్నించాడు రుద్ర. 'వంటవాణ్ని సార్' అన్నాడు. 'హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావ్?' అని ప్రశ్నించాడు. 'సార్‌కు బ్రేక్‌ఫాస్ట్ రెడీ చేసి గదిలోకి తీసుకెళ్లా సార్.. ఇంతలో ఆయన రక్తపు మడుగులో ఉండటం చూసి భయపడిపోయా. వెంటనే కిందికి వచ్చి అమ్మగారికి చెప్పా' వణికిపోతూనే చెబుతూ ఒక్కసారిగా స్పృహకోల్పోయాడు రాము. వెంటనే అతణ్ని పక్కకు తీసుకెళ్లిన సిబ్బంది.. కాస్త మజ్జిగ అందించారు. మిథేశ్ సిటీలో ఓ పాపులర్ ఆంత్రప్రెన్యూర్ కావడంతో హత్య విషయం దుమారం రేపింది. మిథేశ్ ఇంటి చుట్టూ మీడియా ప్రతినిధులు గుమిగూడారు. అక్కడ అంతా గందరగోళంగా ఉంది. ఇదే సమయంలో అక్కడే ఉన్న పనివాళ్లు రుద్ర దగ్గరికి వచ్చారు. 'సార్.. మేం ఇంటికి వెళ్తాం' అన్నారు. 'ఎందుకు.. అంత అర్జెంట్??' ప్రశ్నించాడు రుద్ర. ఇద్దరూ మిన్నకుండిపోయారు. ఇంటికి వెళ్తామన్న ఇద్దరు పనివాళ్లు దంపతులు. భర్త సుబ్బయ్య తోటమాలిగా పనిచేస్తే.. భార్య శాంతమ్మ ఇంటిని చక్కబెడుతుంది. 'మేడమ్.. మీ భర్త హత్య జరిగిన సమయం సుమారు ఒంటిగంట. అప్పుడు మీరు ఏం చేస్తున్నారు?' నిశితను అడిగాడు రుద్ర. 'మధ్యాహ్నం నాకు నిద్రపోవడం అలవాటు. దీంతో నేను హాల్‌లో పడుకొన్నాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికొచ్చిన మిథేశ్.. నాతో ఇదే విషయమై చిన్న గొడవపడ్డాడు. తర్వాత రూమ్‌లోకి వెళ్లి తలుపు వేసుకొన్నాడు. ఇలాంటి గొడవలు మాకు ఎప్పుడూ ఉండేవే. దీంతో నేనూ పడుకొన్నాను. గంట-గంటన్నర తర్వాత రాము పరుగెత్తుకొంటూ వచ్చి నన్ను నిద్రలేపాడు. అయ్యగారు చనిపోయారంటూ బోరుమన్నాడ'ని చెప్తూపోయింది నిశిత. 'మీకు ఎవరైనా శత్రువులు ఉన్నారా?' అని రుద్ర అడిగిన ప్రశ్నకు లేరంటూ తలూపింది నిశిత. 'పనివాళ్లు ఎంతకాలంగా ఇక్కడ పనిచేస్తున్నారు?' అడిగాడు. సుమారు ఐదేండ్లుగా అంటూ బదులిచ్చింది. వాళ్లను కూడా ఇంటరాగేషన్ చేయడానికి రుద్ర వెళ్తుండగా.. 'సార్.. వాళ్ల మీద నాకు ఎలాంటి అనుమానం లేదు. ఎందుకంటే ఒంటిగంట సమయంలో శాంతమ్మ స్టోర్ రూమ్‌లో పాత సామాను సర్దుతున్నది. సుబ్బయ్య మొక్కల పని చూస్తున్నాడు' చెప్పింది నిశిత. 'మరి.. రాము?' సూటిగా ప్రశ్నించాడు రుద్ర. 'వాడు.. వంట వండుతున్నాడు' బదులిచ్చింది. నిశిత చెప్పింది నిజమేనన్నట్టు పనివాళ్లు ఇద్దరు తలూపారు. ఇంతలో రాముకు మెలకువ వచ్చింది. హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావంటూ అప్పుడే లేచిన రామును రుద్ర ప్రశ్నించాడు. వంట చేస్తున్నట్టు బదులిచ్చాడు. గదిలో ఎలాంటి క్లూస్ దొరకలేదని ఫోరెన్సిక్ టీమ్ చెప్పింది. 'సార్.. ఇది హై ప్రొఫైల్ కేసు. త్వరగా సాల్వ్ చేయాలి' అంటూ రామస్వామి అంటుండగానే.. 'ఇది హైప్రొఫైల్ కేసు.. నిజమే బాబాయ్.. అయితే, లో ఐక్యూతో నేరస్తులు ఇంత త్వరగా దొరుకుతారని అనుకోలేదు' అంటూ రుద్ర నవ్వాడు. ఏమీ అర్థం కాలేదన్నట్టు రామస్వామి విస్తుపోయాడు. ఇంతలో లేడీ కానిస్టేబుల్ నిశితను తమదైన శైలితో విచారించడంతో అసలు విషయాన్ని మొత్తం చెప్పేసింది. అంతకుముందే రాముకు కూడా ఇదే ట్రీట్‌మెంట్ ఇవ్వడంతో.. నిశిత, తాను కలిసే మిథేశ్‌ను హత్య చేసినట్టు ఒప్పేసుకొన్నాడు. ఇంతకీ, మిథేశ్‌ను నిశిత-రాము కలిసి హత్య చేశారని రుద్ర ఎలా కనిపెట్టినట్టు?

### అది ఎవరు?

మిథేశ్ హత్య జరిగిన సమయం మధ్యాహ్నం ఒంటిగంట. ఆ సమయంలో ఎవరైనా లంచ్ చేస్తారు. అయితే, మిథేశ్‌కు బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వడానికి వెళ్లానని రాము అబద్ధం చెప్పి రుద్రకు అనుమానం కలిగించాడు. మరోవైపు, మిథేశ్ హత్య జరిగిన సమయంలో తాను పడుకొన్నానని, రాము వచ్చి పిలిస్తేనే తనకు మెలకువ వచ్చిందన్న నిశిత.. హత్య సమయంలో పనిమనుషులు ఎవరేం చేస్తున్నారో కరెక్ట్‌గా చెప్పింది. అంటే, ఆమె నిద్రపోవడం అబద్ధమని తేలింది. కాగా, భార్య-భర్తలైన పనివాళ్లు సుబ్బయ్యకు, శాంతమ్మకు అనుమానం రాకుండా రాము, నిశిత కలిసే ఈ హత్య చేశారని, రాముతో తనకున్న అక్రమ సంబంధాన్ని కనిపెట్టిన మిథేశ్ ఎక్కడ దాన్ని బయటపెడతాడోనన్న భయంతో నిశిత ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టు విచారణలో తేలింది.

## ఈ రెండు ఇన్ఫెక్షన్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణం కావచ్చు



క్యాన్సర్ ఒక ప్రమాదకరమైన, తీవ్రమైన వ్యాధి, ఇది శరీరంలోని ఏ భాగంలోనైనా సంభవించవచ్చు. దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే, అది మరణానికి కూడా దారితీయవచ్చు. దీని కారణంగా, రోగులు ప్రాణాలు కూడా కోల్పోవచ్చు. అటువంటి ప్రమాదాలను తగ్గించడానికి, మీరు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. క్యాన్సర్ మొదటి దశలో ఉన్నప్పుడు, దాని ప్రారంభ పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు. ఈ రోజు మనం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అటువంటి ఇన్ఫెక్షన్ల గురించి తెలుసుకుందాం..

### హెపటైటిస్ బి, సి వైరస్లు

హెపటైటిస్ బి, సి వైరస్‌లు కాలేయ క్యాన్సర్‌కు కారణమయ్యే దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌లు. ఈ వైరస్‌లు రక్తం, లైంగిక సంబంధం ద్వారా లేదా తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తాయి. హెపటైటిస్ నివారించడానికి మొదటి క్యాన్సర్ వ్యాక్సిన్ 1985 లో ప్రవేశపెట్టారు. హ్యూమన్ పాపిల్లోమావైరస్ ఈ వైరస్ గర్భాశయ క్యాన్సర్‌తో ముడిపడి ఉంది. ఈ బ్యాక్టీరియా కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

### గర్భాశయ సంక్రమణ

గర్భాశయ ఇన్ఫెక్షన్ విషయంలో సరైన చికిత్స చాలా ముఖ్యం. ఇది వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది. ఇది తీవ్రమైన రూపాన్ని తీసుకోకుండా సమయానికి ఆపడం చాలా ముఖ్యం. గర్భాశయ సంక్రమణకు సకాలంలో చికిత్స చేయకపోతే, మహిళలు సంతానోత్పత్తి సంబంధిత సమస్యలను ఎదుర్కొంటారు. గర్భాశయ ఇన్ఫెక్షన్ కారణంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. గర్భాశయ ఇన్ఫెక్షన్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

### మానవ పాపిల్లోమావైరస్

హ్యూమన్ పాపిల్లోమా వైరస్ అనేది ఒక రకమైన ఇన్ఫెక్షన్, ఇది తరచుగా లైంగిక సంపర్కం ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ కణాలలో మార్పులకు కారణమవుతుంది. దీనివల్ల ఈ క్యాన్సర్ కణాలు అదుపు లేకుండా పెరుగుతాయి. ఒక వ్యక్తి శరీరంలో రోగనిరోధక శక్తి బలహీనమైనప్పుడు ఇది జరుగుతుంది. ఆపై శరీరం ఇకపై వైరస్‌తో పోరాడలేకపోతుంది. ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఆంధ్రజ్యోతి బాధ్యత వహించదు.)

### ఐదురోజుల నష్టాలకు బ్రేక్

# లాభాల బాటపట్టిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. దాదాపు ఐదు రోజుల అనంతరం మార్కెట్లు లాభాల బాట పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు అమెరికా ద్రవ్యోల్బణం తగ్గాయన్న నివేదికలు దేశీయ మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే 78,488.64 పాయింట్ల వద్ద లాభాల్లో సెన్సెక్స్ మొదలైంది. ఇంట్రాడేలో 78,189.19 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 78,918.12 పాయింట్లకు చేరింది. చివరకు 498.58 పాయింట్లు పెరిగి.. 78,540.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 165.95 పాయింట్లు పెరిగి.. 23,753.45 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 1,565 షేర్లు పురోగమించగా.. 2,348 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ, హిందాల్కో ఇండస్ట్రీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్ ఉన్నాయి. ఇక హీరో మోటోకార్ప్స్, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. సెక్టార్లలో బ్యాంక్, ఎఫ్ఎంసీజీ, మెటల్, ఆయిల్, గ్యాస్, ఎనర్జీ, రియల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. మీడియా ఇండెక్స్ 0.4 శాతం పతనమైంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ స్వల్పంగా పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పతనమైంది.

## ఒక్కటైన నిస్సాన్, హోండా ప్రకటన చేసిన రెండు కంపెనీలు




జపాన్‌కు చెందిన రెండు ప్రముఖ కంపెనీలు ఇప్పుడు ఒక్కటయ్యాయి. నిస్సాన్, హోండా కంపెనీలు జతకలిశాయి. ఈ విషయాన్ని ఆ కంపెనీలు ఇవాళ సంయుక్త ప్రకటన ద్వారా వెల్లడించాయి. ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా చేశాయి. నిస్సాన్ అలియన్స్ సభ్యుడు మిత్‌సుబిషి మోటార్స్ కూడా ఈ కలియికకు అంగీకరించింది. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆటోమేకింగ్ కంపెనీగా ఏర్పడబోతున్నట్లు ఆ రెండు కంపెనీలు సంయుక్తంగా ప్రకటించాయి. హోండా ప్రెసిడెంట్ తోషిహిరో మైబ్ మాట్లాడుతూ.. జాయింట్ హోల్డింగ్ కంపెనీ కింద హోండా, నిస్సాన్ తమ ఆపరేషన్స్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. తొలుత హోండా కంపెనీ ఈ కొత్త మేనేజ్మెంట్‌ను లీడ్ చేయనున్నది. రెండు కంపెనీలకు చెందిన సూత్రాలు, బ్రాండ్ ఇమేజ్‌లను కాపాడుకోనున్నారు. జూన్ వరకు మరోసారి అగ్రిమెంట్‌పై ప్రకటన చేయనున్నట్లు చెప్పారు. ఆగస్టు 2026 నాటికి డీల్ పూర్తి అవుతుందన్నారు. జపాన్‌కు చెందిన టోయోటా కంపెనీతో పాటు జర్మనీకి చెందిన ఫోక్స్‌వాగన్ కంపెనీకి .. ఇక త్వరలో కొత్త కంపెనీ పోటీ ఇవ్వనున్నది. జపాన్ కంపెనీల్లో టోయోటా లీడింగ్‌లో ఉన్నది. మాజ్డా మోటర్ కంపెనీతో టెక్నాలజీ షేర్ చేసుకుంటోంది టొయోటా. 2023లో హోండా 40 లక్షలు, నిస్సాన్ 34 లక్షల వాహనాలను ఉత్పత్తి చేసింది. మిత్‌సుబిషి మోటార్స్ కేవలం పది లక్షలు మాత్రమే ఉత్పత్తి చేసింది. హోండాతో కలిసిపోతున్నట్లు వార్తలు రాగానే.. ఒక్కసారిగా నిస్సాన్ షేర్లు దూసుకెళ్లాయి.

## ఐపీఓల బూమ్ లిస్టింగ్‌తో 90 సంస్థల రూ.1.60 లక్షల కోట్ల నిధుల సేకరణ ఇన్వెస్టర్ల నుంచి అసాధారణ రెస్పాన్స్




పరిశ్రమల నిర్వహణకు నిధులు అవసరం.. సొంత వనరులతో సంస్థ ప్రారంభించినా.. సేవల విస్తరణకు నిధుల సేకరణ తప్పనిసరి. అందుకు స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ ఒక మార్గం. ఈక్విటీ మార్కెట్లలో లిస్టింగ్ కావాలంటే ఆయా సంస్థలు ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వెళ్లాల్సి ఉంటుంది. అందుకు అనుకూల మార్కెట్ పరిస్థితులు, రెగ్యులేటరీ నిబంధనలు సానుకూలంగా ఉండాల్సి ఉంటుంది. గతంతో పోలిస్తే మార్కెట్లో సానుకూల పరిస్థితులు, రెగ్యులేటరీ నిబంధనల్లో పురోగతితో పలు సంస్థలు ఐపీఓకు వెళుతున్నాయి. ఐపీఓల ద్వారా నిధుల సేకరణలో దేశీయ కార్పొరేట్ సంస్థలు, స్టార్టప్ సంస్థలు మరో మైలురాయిని దాటాయి. స్టాక్ మార్కెట్లలో ఆయా కంపెనీల లిస్టింగ్.. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి సంకేతంగా నిలుస్తుంది. ఈ ఏడాది 90 కంపెనీలు ఐపీఓ ద్వారా రికార్డు స్థాయిలో రూ.1.6 లక్షల కోట్ల నిధులు సేకరించాయి. 2025లోనూ ఐపీఓల ద్వారా భారీగా నిధులు సమకూర్చుకునేందుకు పలు కంపెనీలు క్యూ కడుతున్నాయి. దీర్ఘకాలిక వృద్ధి లక్ష్యంతో ఐపీఓలతో షేర్లు జారీ చేసిన సంస్థల విశ్వాసంతోపాటు లిస్టింగ్ లాభాల కోసం ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురుచూడటం ఈ ఏడాదిలో అసాధారణమనే చెప్పాలి. దేశ చరిత్రలో అత్యధికంగా దక్షిణ కొరియా ఆటోమొబైల్ కంపెనీ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27,870 కోట్ల నిధులు సేకరించింది. ఈ ఏడాది దేశ చరిత్రలోనే అతి పెద్ద ఐపీఓగా నిలుస్తుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ రీత్యా చిన్న, మధ్య, భారీ పరిశ్రమలు ఐపీఓల ద్వారా రూ.867 కోట్ల నుంచి రూ.1700 కోట్ల వరకూ నిధులు సేకరించాయి. ఇక ప్రైవేట్ టెలికం ఆపరేటర్ సంస్థ వొడాఫోన్ ఐడియా ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్పీఓ) ద్వారా రూ.18 వేల కోట్ల నిధులు సేకరించింది.

**ఈ ఏడాది ప్రధాన ఐపీఓల వివరాలివే**

**హ్యుండాయ్ మోటార్స్: రూ.27,870 కోట్లు.**

**స్విగ్గీ : రూ.11,327 కోట్లు.**

**ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ : రూ.10 వేల కోట్లు.**

**బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రూ.6,560 కోట్లు.**

**ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ: రూ.6,145 కోట్లు.**

**అతి చిన్న ఐపీఓ : విభోర్ స్టీల్ ట్యూబ్స్ %-% రూ.72 కోట్లు.**

**ఐపీఓల్లో సబ్ స్క్రిప్షన్ ఇలా**

నిధుల సేకరణలో చిన్నదైనా విభోర్ స్టీల్ ట్యూబ్స్ ఐపీఓ 320 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కేఆర్ఎన్ హీట్ ఎక్స్ఛేంజర్ అండ్ రిఫ్రిజిరేషన్, మన్బా ఫైనాన్స్ అండ్ గాలా ప్రిసిషన్ ఇంజినీరింగ్ ఐపీఓలు 200పై చిలుకు రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. వన్ మొబిక్విక్ సిస్టమ్స్, యూనీ కామర్స్ ఈ-సొల్యూషన్స్, డిఫ్యూజర్ ఇంజినీర్స్, బీఎల్ఎస్ ఈ-సర్వీసెస్, ఎగ్జిమ్ టెలీ సిస్టమ్స్ ఐపీఓల్లో 100 రెట్లు సబ్‌స్క్రిప్షన్లు నమోదయ్యాయి. 60కి పైగా కంపెనీలు స్టాక్ మార్కెట్లలో లిస్టయిన రోజే పాజిటివ్ ఫలితాలు అందుకోవడం ఓ రికార్డుగా నిలిచింది. విభోర్ స్టీ ట్యూబ్స్, బీఎల్ఎస్ ఈ సర్వీసెస్, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్, కేఆర్ఎన్ హీట్ ఎక్స్ఛేంజర్ తదితర సంస్థలు లిస్టింగ్ రోజు 100 శాతానికి పైగా లబ్ధి పొందాయి.

**ఈ నెలలో ఐపీఓల తీరిలా**

కేవలం ఈ నెలలోనే 15 సంస్థలు ఐపీఓకు వెళ్లడం ఒక అసాధారణ ప్రక్రియ కానున్నది. ఈ నెల 23,24 తేదీల్లో మరో ఎనిమిది సంస్థల ఐపీఓలు మార్కెట్లలోకి రానున్నాయి. పరిస్థితులు ఇలాగే సాగితే వచ్చే ఏడాది 75 సంస్థల యాజమాన్యాలు ఐపీఓల ద్వారా రూ.2.5 లక్షల కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. వాటిల్లో హెచ్డీబీ ఫైనాన్సియల్ సర్వీసెస్ రూ.12,500 కోట్లు, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ రూ.15 వేల కోట్ల విలువైన ఐపీఓలు ఉన్నాయి. 2023లో 67 కంపెనీలు ఐపీఓల ద్వారా కేవలం రూ.49,436 కోట్ల నిధులు సేకరించాయి. 2021లో కేవలం 63 కంపెనీలు రూ.1.2 లక్షల కోట్ల నిధుల సేకరణ గత రెండు దశాబ్దాల్లోనే 'బెస్ట్ ఐపీఓ ఇయర్'గా నిలుస్తుంది.

# ఆగండి.. తొందరొద్దు




### ఆరోగ్య బీమా క్లెయిముల్లో తెలివిగా వ్యవహరించండిలా

ప్రస్తుతం ఆరోగ్య బీమాపై అందరిలోనూ అవగాహన పెరిగింది. ఎప్పుడు, ఎవరికి ఏమవుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్న మనకు బీమా.. కొండంత అండగానే చెప్పాలి. అయితే ఈ బీమా క్లెయిముల్లో మాత్రం చాలామంది తొందరపాటుతో వ్యవహరిస్తున్నారు. దీంతో బీమా ప్రయోజనాలను పాలసీదారులు పెద్ద మొత్తంలో కోల్పోవాల్సి వస్తున్నది. ముఖ్యంగా ఈ శీతాకాలంలో శ్వాసకోశ, చర్మ సంబంధ సమస్యలు, ఇన్ఫెక్షన్లు సహజం. అందుకే కంగారుపడి ప్రతీ చిన్న అవసరానికీ బీమానే ప్రత్యామ్నాయంగా చూడవద్దు. క్లెయిములకు వెళ్లవద్దు. అనారోగ్యం బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోండి. సమస్య ముదిరితే వైద్యుల సలహా మేరకే పెద్ద ఖర్చులకు మాత్రమే బీమాను వినియోగిస్తే మంచిది. అసలు ఆరోగ్య బీమాలో క్లెయిములు లేకపోతే వచ్చే లాభాలేంటో తెలుసా?

**నో-క్లెయిం బోనస్**

ఆరోగ్య బీమా తీసుకున్నాక తర్వాతి రెన్యువల్ వరకు ఆ బీమాను ఉపయోగించకపోతే.. అందుకుగాను బీమా సంస్థలు పాలసీదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలే ఈ నో-క్లెయిం బోనస్‌లు. వీటిలో క్యుములేటివ్ బోనస్, ప్రీమియంపై డిస్కౌంట్లుంటాయి.

**క్రమేణా పైపైకి**

తొలి సంవత్సరం ఎలాంటి క్లెయిములు లేకపోతే మలి సంవత్సరం పాలసీ తీసుకునేటప్పుడు అంతే మొత్తానికి బీమా కవరేజీ 10 శాతం మేర పెరుగుతుంది. ఉదాహరణకు రూ.20 వేలు చెల్లించి రూ.20 లక్షల పాలసీని తీసుకున్నారు. తొలి ఏడాది కాలంలో ఏ క్లెయిం చేయలేదు. దీంతో రెండో ఏడాదీ అదే రూ.20 వేలకు రూ.22 లక్షల బీమా కవరేజీ లభిస్తుంది. ఇక్కడ నో-క్లెయిం బోనస్ రూ.2 లక్షలు (10 శాతం) అన్నమాట. ఇలా తర్వాతి సంవత్సరాల్లోనూ రూ.2 లక్షల చొప్పున బీమా కవరేజీ పెరుగుతూపోతుంది. వీటినే క్యుములేటివ్ బోనస్‌లు అంటారు.

**రాయితీలుజి**

ప్రతి సంవత్సరం క్లెయిములు లేకపోతే ఆ పాలసీదారులకు ఇన్సూరెన్స్ సంస్థలు.. బీమా ప్రీమియంలపై రాయితీలనూ అందిస్తాయి. రెన్యువల్ సమయంలో ఈ తగ్గింపులను అందుకోవచ్చు. ఉదాహరణకు రూ.20 లక్షల ఆరోగ్య బీమాను రూ.20 వేలు పెట్టి తీసుకున్నారు. తొలి ఏడాది ఎలాంటి క్లెయిం చేయలేదు. దీంతో మీ ప్రీమియంలో 10 శాతం తగ్గింపు లభిస్తుంది. అంటే తర్వాతి సంవత్సరం రూ.18 వేలు చెల్లిస్తే చాలు. రూ.20 లక్షల కవరేజీ వస్తుంది. ఇలా తర్వాతి సంవత్సరాలకూ నిబంధనలకు లోబడి 10 శాతం తగ్గింపులు వర్తిస్తాయి.


**చివరగా..**

చిన్నచిన్న వాటికే క్లెయిములు చేస్తే ఆరోగ్య బీమా ద్వారా పొందే ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు, ఇతరత్రా సీజనల్ వ్యాధులకు ఆరోగ్య బీమాలను ఉపయోగించుకోవడం మానేయండి. పెద్ద సమస్యలు ఎదురైతేనే బీమాను వాడుకోండి. అలాగే ఆరోగ్యంగా ఉన్నప్పుడే బీమాలను తీసుకోండి. బీపీ, షుగర్ వంటివి వచ్చాక తీసుకుంటే ప్రయోజనాలకు కోతలు తప్పవు. ఆరోగ్య బీమా తీసుకునేటప్పుడు వాస్తవాలను వెల్లడించండి. ప్రీమియంలను రెగ్యులర్‌గా చెల్లించండి. నిజాలను దాస్తే ఇబ్బందులు తప్పవు. నో-క్లెయిం బోనస్‌లు.. ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్లు, ఇండివీడ్యువల్ హెల్త్ ఇన్సూరెన్స్‌లకూ వర్తిస్తాయి.

# రివర్స్ మార్ట్‌గేజ్




### ఈ గృహ రుణం ఎవరికి, ఎలా వస్తుందో తెలుసా!




సంప్రదాయ గృహ రుణానికి భిన్నంగా ఇటీవలికాలంలో రివర్స్ మార్ట్‌గేజ్ లోన్లు స్థిరాస్తి మార్కెట్‌లో పాపులారిటీని సంతరించుకుంటున్నాయి. వృద్ధాప్యంలో ఏ ఆదాయం లేని ఇంటి యజమానులకు నిజంగా ఇవి ఆర్థిక భరోసానే కల్పిస్తున్నాయి. నగదు అవసరాలు లేదా ఇతరత్రా జీవన వ్యయాల కోసం ఉన్న ఇంటిని అమ్ముకొని రోడ్డునపడకుండా ఉన్న ఇంట్లోనే సంతోషంగా ఉంటూ ఆర్థిక భద్రతను పొందేలా ఈ లోన్లు సీనియర్ సిటిజన్లకు కలిసొస్తున్నాయి.

**ఏయే రకాలు? హోం ఈక్విటీ కన్వర్షన్ మార్ట్‌గేజ్**

ఈ హెచ్ఈసీఎం పథకం అత్యంత ఆదరణ కలిగినది. రివర్స్ మార్ట్‌గేజ్ వెసులుబాటు విస్తృతంగా అందుబాటులో ఉంటుంది. 62, ఆపై వయసు కలిగినవారి కోసం దీన్ని రూపొందించారు. ఇంటి ఈక్విటీలో కొంత భాగాన్ని నగదులోకి మార్చుకోవచ్చు.

ప్రొప్రైటరీ రివర్స్ మార్ట్‌గేజ్

ఈ సదుపాయాన్ని ప్రైవేట్ బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు అందిస్తున్నాయి. అధిక విలువ కలిగిన ఇంటి యజమానుల కోసం దీన్ని డిజైన్ చేశారు. అయితే హెచ్ఈసీఎంకు అర్హత లేకపోతేనే దీనికి అర్హులు.

**సింగిల్-పర్పస్ రివర్స్ మార్ట్‌గేజ్**

ఓ నిర్ధిష్ట అవసరం కోసం నగదు కావాలనుకునే ఇంటి యజమానులను దృష్టిలో పెట్టుకొని తెచ్చినదే ఈ పథకం. ఇంటి అభివృద్ధికైనా లేదా వైద్య ఖర్చులైనా కావచ్చు. దీన్ని నాన్-ప్రాఫిట్ ఆర్గనైజేషన్స్, ప్రభుత్వ ఏజెన్సీలు వాడుకొంటాయి.

ఏయే డాక్యుమెంట్లు అవసరం?

రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ పొందడానికి ఓటర్ ఐడీ, పాన్, ఆధార్, పాస్‌పోర్ట్, ఎంప్లాయీస్ ఐడీ కార్డ్ వంటి ఐడెంటిటీ ప్రూఫ్‌లు అవసరం.

అడ్రస్ ప్రూఫ్‌లుగా ఓటర్ ఐడీ కార్డ్, కరెంట్ బిల్లు, పాస్‌పోర్ట్ వంటివి చూపించవచ్చు.

ఇల్లు మీదే అని చెప్పడానికి టైటిల్ డీడ్, ప్రాపర్టీ ట్యాక్స్ రశీదులు, మీ పేరిట ఉన్న కరెంట్ లేదా గ్యాస్ ఇతరత్రా బిల్లులు కావాలి.

పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అవసరం. కావాల్సిన మరికొన్ని పత్రాలనూ సమర్పించాల్సిందిగా రుణదాతలు కోరవచ్చు.

**ఫీజులు-చార్జీలు**

ఈ రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ కోసం ఫీజులు, చార్జీలు ఆయా బ్యాంకులు లేదా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలనుబట్టి మారుతూ ఉన్నాయి.

ప్రాసెసింగ్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ చార్జీలు వంటివి ఉంటాయి.

రుణం తీసుకున్నాక నిబంధనలకు విరుద్ధంగా ముందే చెల్లించినా, ఒక బ్యాంక్ నుంచి మరో బ్యాంక్ లేదా సంస్థలకు మారినా జరిమానాలు పడుతాయి.

హోం ఇన్సూరెన్స్ పాలసీకి సంబంధించి అన్ని ప్రీమియంల చెల్లింపులు సకాలంలో ఉండాలి.

**గుర్తుంచుకోండి**

సాధారణ గృహ రుణాలతో పోల్చితే ఈ రివర్స్ మార్ట్‌గేజ్ లోన్లపై అధిక వడ్డీరేట్లు పడుతాయి.

మార్కెట్ ట్రెండ్‌కు తగ్గట్టే ఫిక్స్‌డ్ లేదా ఫ్లోటింగ్ రేట్ల విధానాలను రుణగ్రహీతలు ఎంచుకోవచ్చు.

ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 10(43) కింద ఈ రుణం ద్వారా అందుకునే లంప్సమ్ లేదా వాయిదా చెల్లింపుల ఆదాయంపై సీనియర్ సిటిజన్ల (రుణగ్రహీతలు)కు పన్ను మినహాయింపుంటుంది.

ఈ లోన్ తీసుకునేటప్పుడు తెలియకపోతే ఏ డాక్యుమెంట్లపైనా సంతకాలు చేయవద్దు. గుర్తుతెలియని సంస్థలు ఆఫర్ చేసే రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ల వైపు వెళ్లకపోవడమే మంచిది.

మరింత సమాచారం, అవగాహన కోసం బ్యాంకులకు నేరుగా వెళ్లి, అక్కడి ప్రతినిధులను సంప్రదించడం ఉత్తమం.

రుణం కావాలను కునేవారికి ఆన్‌లైన్ దరఖాస్తుతో 4 రోజుల్లోనే అప్రూవల్ ఇస్తున్న దేశంలోని పలు ప్రైవేట్ బ్యాంకులు.

అర్హత ఏంటి?

రుణగ్రహీతకు 60 ఏండ్లు, ఆపైనే ఉండాలి. కో-బారోవర్‌గా భర్త లేదా భార్య ఉంటే వారి వయసూ 55 ఏండ్లు దాటాలి.

ఏ ఇంటి ద్వారా మీరు రివర్స్ మార్ట్‌గేజ్ లోన్‌కు వెళ్లాలనుకుంటున్నారో.. ఆ ఇల్లు మీకు (రుణగ్రహీత) పూర్తిగా సొంతమైనదై ఉండాలి. అలాగే ఆ ఇల్లు మీ ప్రధాన నివాసమై ఉండాలి. అంతేగాక ఇంకా 20 ఏండ్లకుపైగా నివాసయోగ్యమైనదై ఉండాలి.

రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ తీసుకునే ఇంటికి ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉండకూడదు. దానిపై ఏ అప్పులూ ఉండరాదు. ఇంటికి ఏ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు రిపేర్ చేస్తూ చక్కగా కాపాడుకోవాలి.

రుణగ్రహీత ఆదాయం, క్రెడిట్ స్కోర్, అప్పు చెల్లించే సామర్థ్యం ఇలాంటి వేటినీ రుణదాత (బ్యాంక్ లేదా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ)లు పరిశీలించారు. ఇంటి పరిస్థితి, దానికి సంబంధించిన అన్ని అంశాలనే క్షుణ్ణంగా చూస్తారు.

**ఇదీ సంగతి..**

రివర్స్ మార్ట్‌గేజ్‌లో ఇంటి విలువలో 80 శాతందాకా రుణంగా లభిస్తుంది.


ఒకేసారి లేదా నెల, త్రైమాసిక, అర్ధవార్షిక, వార్షిక వాయిదాల్లో ఇంటి యజమాని (రుణగ్రహీత)కి రుణం సొమ్ము అందుతుంది.

రుణం తీసుకున్నాక ఆ ఇంట్లోనే రుణగ్రహీతలు ఉండవచ్చు. ఇంటిని అమ్ముకోవడమో, లేకుంటే ఖాళీ చేయడమో, లేదా రుణగ్రహీత(లు) చనిపోయాకే రుణం, వడ్డీ చెల్లింపులు మొదలవుతాయి. అప్పటిదాకా ఎలాంటి చెల్లింపులుండవు.

తీసుకున్న రుణం పూర్తిగా చెల్లించాకే రుణగ్రహీత (యజమాని) లేదా వారసులకు ఇంటిపై మళ్లీ హక్కులు వస్తాయి.

రుణం చెల్లించలేని పరిస్థితులు తలెత్తితే రుణం ఇచ్చినవారు ఇంటిని వేలం వేసి బకాయిలను వసూలు చేసుకుంటారు.

# మార్కెట్‌పై బేర్ పట్టు



### మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టపుటేరులు పారుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ కఠిన ద్రవ్య వైఖరి దిశగా అడుగులు వేస్తుండటం మదుపరులకు అస్సలు రుచించడం లేదు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఏకంగా 4,091.53 పాయింట్లు లేదా 4.98 శాతం కోల్పోయి 79వేల మార్కుకు దిగువన 78,041.59 వద్ద ముగిసింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 1,180.80 పాయింట్లు లేదా 4.76 శాతం దిగజారి 24వేల మార్కును చేజార్చుకొని 23,587.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ఇన్వెస్టర్లు అమ్మకాల ఒత్తిడికే లోను కావచ్చన్న అంచనాలున్నాయి. ఫలితంగా ప్రధాన రంగాల్లో లాభాల స్వీకరణకు వీలుందంటున్నారు. ఇక ఈ వారం డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు కూడా ప్రధానమే. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,900-24.100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**గమనిక..**

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.



# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'మిరాయ్'..

'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకున్న తేజ సజ్జా.. ఇప్పుడు మరోసారి సూపర్ హీరోగా అలరించేందుకు సిద్ధమైపోయాడు. 'మిరాయ్' మూవీతో రాబోతున్నాడు. తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. అలానే మూవీ కొత్త రిలీజ్ తేదీని కూడా ప్రకటించారు. తేజ సజ్జా హీరోగా నటిస్తున్న 'మిరాయ్'లో పవర్‌ఫుల్ విలన్‌గా మంచు మనోజ్ కనిపించబోతున్నాడు. టీజర్ అయితే బందోబస్తుగా ఉంది. ప్రభాస్ 'కల్కి' తరహాలో త్రేతా యుగం, కలియుగం మధ్య ఏదో లింక్ ఉన్నట్లు చూపించారు. విజువల్స్ మాత్రం టాప్ నాచ్ ఉన్నాయి. అలానే లొకేషన్స్ కూడా అదిరిపోయాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్?తో నిర్మించింది. తొలుత అనుకున్నట్లు ఆగస్టు 1న కాకుండా సెప్టెంబరు 5న ఏడు భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మరి తేజ సజ్జా ఈసారి హిట్ కొడితే.. పాన్ ఇండియా వైడ్ హీరోగా సెటిలైపోవచ్చు. విలన్‌గా మనోజ్ కూడా అంచనాలు పెంచేలా కనిపించాడు. చివర్లో రాముడి ఎంట్రీ ఉందన్నట్లు చూపించి ఆసక్తి పెంచారనే చెప్పొచ్చు.

# కథ నచ్చడంతో నేనే నిర్మించా: రూపేష్



"ప్రస్తుతం మన సినిమాల్లో స్వచ్ఛమైన ప్రేమను చూపించడం లేదు. మా 'షష్టిపూర్తి' చిత్రంలో కుటుంబ అంశాలతో పాటు అన్ని రకాల భావోద్వేగాలను చూపించాం. అలాగే అందమైన ప్రేమకథ కూడా ఉంది. ఇందులోని పాత్రల్ని చూస్తే తమని తాము చూసుకున్నట్టుగా ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు" అని హీరో%-%నిర్మాత రూపేష్ తెలిపారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో, రూపేష్, ఆకాంక్షా సింగ్ జంటగా నటించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్‌పై రూపేష్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో రూపేష్ విలేకరులతో మాట్లాడుతూ%-% "షష్టిపూర్తి' కథను రాజేంద్ర ప్రసాద్‌గారి కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకు పాత్ర కోసం నన్ను సంప్రదించారు. పవన్‌గారు చెప్పిన ఈ కథ బాగా నచ్చడంతో ఈ కథని రాజీ పడకుండా తీయాలనే ఆలోచనతో నేనే నిర్మించాను. ఔట్‌పుట్ చూసుకున్నాక... కథ విన్నప్పుడు కంటే రెండింతల సంతృప్తి కలిగింది. పవన్‌గారు అంత బాగా తెరకెక్కించారు. మా చిత్రానికి ఇళయరాజా, తోట తరణివంటి పెద్ద సాంకేతిక నిపుణులు పని చేయడంతో బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువైంది. అయితే ఆ ఖర్చు అంతా తెరపై కనిపిస్తుంది. మా ఆయి ప్రొడక్షన్స్ అంటే మా అమ్మ ప్రొడక్షన్ అని అర్థం. నేను నటించిన తొలి చిత్రం '22'. అయితే ముందుగా 'షష్టిపూర్తి' విడుదలవుతోంది. '22'ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాం. నా తర్వాతి సినిమాలకు రెండు మూడు కథలు సిద్ధంగా ఉన్నాయి" అని చెప్పారు.



# ఆ సినిమాకి వెళ్తే హీరో కార్తీని థియేటర్ నుండి బయటకు నెట్టేశారా!


సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తనదైన టాలెంట్‌తో మంచి పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్నాడు హీరో కార్తి. పరుత్తివీరన్ (2007) సినిమాతో నటుడిగా అడుగుపెట్టిన కార్తీ అంతకముందు మణిరత్నం దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించాడు. కార్తి సినిమాలకి తమిళంలోనే కాక తెలుగులోను మంచి క్రేజ్ ఉంది. ఆయన పలు తెలుగు సినిమాలలోను నటించి మెప్పించాడు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ పోతున్నారు కార్తి. ఇప్పుడు ఆయనకి సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. కార్తీకి చిన్నప్పటి నుండి సినిమాలు అంటే చాలా పిచ్చి. ఏ కొత్త సినిమా వచ్చిన వెంటనే చూడాల్సిందే. కాలేజీ రోజుల్లో చదువుకునేటప్పుడు 'రంగీలా' సినిమాని ఎన్నిసార్లు చూశానో లేక్కే లేదు అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఇక ఆ సినిమాలోని తన్హా తన్హా పాటకు ఫిదా అయిపోయి తరుచూ థియేటర్‌కి వెళ్లి ఆ పాటని చూసేవాడట. ఒకసారి టిక్కెట్‌కి డబ్బులు లేకపోవడం వలన దొంగచాటుగా థియేటర్‌కి వెళ్ళాను. నా హడావిడి చూసి థియేటర్ సిబ్బంది టిక్కెట్ అడగడంతో నా దగ్గర లేదని చెప్పాను. దాంతో నన్ను బయటకి గెంటేశారు. అప్పుడు పంతానికి పోయి ఆ నెక్ట్స్ షోకే టిక్కెట్ తీసుకుని మళ్లీ సినిమా చూశా అని తన చిన్ననాటి ఘటనను గుర్తుచేసుకున్నారు కార్తి. కేవలం సినిమా కోసమే కాదు, సంగీతంపై తనకున్న ఇష్టం అలా ఉండేదని కార్తి వెల్లడించారు. ఇక కాలేజీ చదివే రోజుల్లో టికెట్ లేకుండా వెళ్లిన కార్తి, ఇప్పుడు కోలీవుడ్?లో స్టార్ హీరోగా ఓ వెలుగు వెలుగున్నారు. 'ఆవారా' సినిమాతో అదరగొట్టిన కార్తి ఆ తర్వాత 'యుగానికి ఒక్కడు', 'ఊపిరి' 'శకుని', 'ఖాకీ', 'ఖైదీ' సినిమాలతో తనకంటూ ఫ్యాన్ బేస్ ఏర్పర్చుకున్నారు.



# ఆ సినిమా ఎందుకు చేశావ్ అని అడిగారు

బిగ్‌బాస్ 2వ సీజన్‌లో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్న నందిని రాయ్.. తర్వాత చాలా సినిమాల్లో నటించింది. కానీ దళపతి విజయ్ 'వారసుడు' చేసి మాత్రం తప్పు చేశానని అంటోంది. అందుకు గల కారణాన్ని కూడా చెప్పుకొచ్చింది. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈమె.. మిస్ ఆంధ్రప్రదేశ్‌గానూ నిలిచింది. ప్రస్తుతం అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. ఎక్కువగా బోల్డ్ రోల్స్ చేస్తూ ఫేమస్ అయింది. వారసుడు చిత్రంలో నటించడం గురించి మాట్లాడిన నందిని రాయ్.. 'విజయ్ సర్ 'వారసుడు'లో నాది చిన్న రోల్ కాదు. నెరేషన్ ఇచ్చినప్పుడు ప్రకాశ్ రాజ్ కూతురు పాత్ర, శ్రీకాంత్‌ని రెచ్చగొట్టి అతడి కుటుంబాన్ని విడదీయాలి. ఇదంతా షూటింగ్ కూడా చేశారు. కానీ ఎడిటింగ్‌లో సీన్లన్నీ తీసేశారు. మొత్తంగా చూస్తే మూవీలో 2 నిమిషాలు కూడా లేదు నా పాత్ర. రిలీజ్ తర్వాత ఎందుకు ఈ సినిమా చేశావ్ అనే ప్రశ్నలు వచ్చాయి. ఈ మూవీ చేసినందుకు మాత్రం బాధపడ్డాను. ఇదంతా నేను ఊహించలేదు. ఆ చిత్రం వల్ల నాపై నెగిటివ్ ఇంపాక్ట్ వచ్చింది. వారసుడు తరహా పాత్రలు మళ్లీ చేయను' అని చెప్పుకొచ్చింది. 2011లో '040' అనే తెలుగు సినిమాతో నందిని రాయ్ నటిగా మారింది. సుధీర్ బాబు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రంలో హీరోయిన్ రోల్ పడింది. కానీ పెద్దగా ఉపయోగపడలేదు. సిల్లీ ఫెలోస్, శివరంజని, సీఎస్ఐ సనాతన్, భాగ్ సాలే తదితర చిత్రాలైతే చేసింది గానీ గుర్తింపు మాత్రం అంతంత మాత్రంగానే వచ్చింది. అలానే తన అనారోగ్య సమస్యల గురించి కూడా నందిని రాయ్ బయటపెట్టింది. గతంలో స్నేహితులతో కలిసి గోవా వెళ్లినప్పుడు బీచ్‌లో ఎంజాయ్ చేస్తున్నా. నీటిలో ఒక గుడ్డ.. నా కాలికి పదేపదే తగులుతూ ఉంది. ఎన్నిసార్లు వదిలినా నా కాలికి చుట్టుకుంది. తీరా తీసి చూస్తే అందులో ఎవరికో చేతబడి చేసి రెండు బొమ్మలు, సూదులు గుచ్చి ఉన్నాయి. పువ్వులు, ఎవరిదో జుట్టు కూడా ఉంది. ఆ షాక్‌తో చాలా డిస్టర్బ్ అయ్యాను. మూడు రోజులు జ్వరంతో బాధపడ్డాను. దాని తర్వాత కొన్ని రోజులు అనారోగ్య సమస్యలు వేధించాయి. చావు మీద భయం వచ్చింది. దీంతో ఇంట్లో నుంచి బయటకు రావడానికి దాదాపు రెండేళ్లు పట్టింది. అప్పుడు సినిమా ఆఫర్స్ వచ్చినా అనారోగ్యం వల్ల చేయలేకపోయాయను. ఆ మూవీస్ చేసుంటే నాకు సక్సెస్ వచ్చి ఉండేదేమో అని భావోద్వేగానికి గురైంది.

# కన్నప్ప నుంచి 'శ్రీకాళహస్తి' ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'కన్నప్ప' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, విడుదలకు నెల రోజుల సమయం మాత్రమే ఉండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేశారు మంచు విష్ణు. ఈ నేపథ్యంలోనే సినిమాలోని ఒక ప్రత్యేక భక్తి గీతాన్ని తాజాగా విడుదల చేశారు మేకర్స్. 'కన్నప్ప' చిత్రం నుండి "శ్రీకాళహస్తి" అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ భక్తి గీతానికి ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటను ఆలపించారు. వారి గాత్రం ఈ పాటకు మరింత ఆధ్యాత్మికతను జోడించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. స్టీఫెన్ దేవస్సీ ఈ పాటకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ ఆధ్యాత్మిక గీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటూ, సినిమాపై అంచనాలను పెంచుతోంది. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ మరియు అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332